# చోరీల నిర్మూలనకు వ్యక్తిగత జాగ్రత్తలు అవసరం

చోరీలపట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

సమిష్టి కృషితోనే నేరాల నియంత్రణ సాధ్యం

వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి.రంగనాథ్



2లో...



వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

గురువారం 18, మే 2022 16 పేజీలు

జనగామ, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం జనగామలో సక్రమంగా జరగడంలేదని అనేక ఆరోపణలు ఉన్నాయి. ఇటీవలే జనగామ ఠాణాలోని పోలీస్‌శాఖలో జరుగుతున్న పరిణామాలే ఇందుకు నిదర్శనమని పలువురు వాపోతున్నారు. గత పోలీస్ అధికారులు జనగామలోని అన్ని ప్రాంతాలను పెట్రోలింగ్ చేయించేలా సరైన చర్యలు తీసుకుని ప్రజలకు మెరుగైన పోలీసింగ్ సేవలను అందించారు. ఇప్పుడున్న పోలీసులు వ్యాపారస్తులు దుకాణాలు బంద్ చేయడం వరకు ప్రధాన దారులపై కూయ్ కుయ్ మంటు తిరుగుతుండడం గమనార్హం. దీంతోజనగామ ఠాణా పరిధిలో నిత్యం ఏదో ఒక దొంగతనం జరుగుతూనే ఉంది. జనగామలో కొంతమంది బైకర్స్ వారి బైక్‌లతో పోలీస్ కార్యాలయాల ముందే జోరుగా హల్‌చల్ చేస్తుండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.



2 లో..

# కానరాని.. పోలీస్!

- తరుచూ దొంగతనాలు
- హైవేకే పరిమితమైన పెట్రోలింగ్
- జోరుగా బైకర్స్ హల్ చల్
- పోలీసుశాఖ పనితీరుపై ఇంటలిజెన్స్ ఆరా

**- తరుచుగా దొంగతనాలు..:**

పోలీసులు సరైన నిఘా విభాగాలను ఏర్పాటు చేసుకోకపోవడంతో పాటు పట్టణ శివారు ప్రాంతాలు, రైల్వే కనెక్టివిటి ఉన్న ప్రాంతాలపై దృష్టి పెట్టకపోవడంతో జనగామలో తరుచు ఏదో ఒక దొంగతనం జరుగుతూనే ఉంది. తాజాగా జనగామలో ఆలయాలకు చెందిన హుండీలను దొంగలు ధ్వంం చేశారు. జనగామలో ద్విచక్రవాహనాలతో పాటు ఆర్‌టీసీ బస్టాండ్‌లో దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయి. అయినప్పటికీ పోలీసులు పనితీరు మెరుగుపర్చకపోవడమే కారణమని తెలుస్తుంది.



# చిరు ధాన్యాల సాగుపై.. అన్నదాతల చూపులు

2లో...

నల్లబెల్లి- ప్రభాతవార్త:

గత 35 సంవత్సరాల నుండి ప్రస్తుత రోజుల వరకు అన్నదాతలు వాణిజ్య పంటలు చూడటంతో పాటు కేవలం వరి ధాన్యంపై మొక్కజొన్నపై మొగ్గుచూపి పంటలు పండిస్తున్నారు. ఈ నేపథ్యంలో రైతన్నలు అష్టకష్టాలు పడి పంట కాపాడుకునేందుకు అనేక రసాయనాలను వాడే కార్యక్రమాన్ని అలవాటు చేసుకున్నారు. ఇంత చేసినా అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న సామెత చందంగా ప్రకృతి వైపరిత్యాలు ఒకవైపు మరో పక్క పంట చేతికి అందిన అనంతరం దిగుబడి పెరిగినప్పటికి మార్కెట్‌లో మద్దతు ధర లేకపోవడం లాంటి ఇబ్బందులను అన్నదాతలు ఎదుర్కొంటూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల చిరు ధాన్యాలకు మార్కెట్‌లో బలే గిరాకీ ఉండటం వరి ధాన్యం కంటే ఎక్కువ చిరు ధాన్యాలను బుజించేందుకు ప్రజలు ఇప్పుడిప్పుడే అలవాటు చేసుకోవడంతో అలాంటి చిరుధాన్యాల సాగువైపు అన్నదాతలు చూస్తున్నారు. నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన బూస రాంమూర్తి

- పంట మార్పిడితో అధిక దిగుబడులు
- పచ్చ, తెల్ల జొన్నలకు మార్కెట్ గిరాకి
- తక్కువ సాగునీరుతో ఎక్కువ సాగుబడి
- పాత రోజులు గుర్తుకు వస్తున్నాయంటున్న అన్నదాతలు
- రసాయన ఎరువుల వాడకానికి స్వస్తి



2లో...

# ప్లాట్ల దందా..

యధేచ్ఛగా అధిక ధరలతో విక్రయాలు

పంట భూములే ప్లాట్లు

అనుమతులు లేకున్నా అమ్మకాలు

కోల్‌బెల్ట్‌లో ఈదో రకం దోపిడి



2లో...

# జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

-జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జాతీయ రహదారలపై ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో డీసీపీ సీతారాంతో కలిసి రోడ్డు సేఫ్టీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ




13లో...

# ప్రజా గర్జన సభను జయప్రదం చేయండి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

# కానరాని జనగామ పోలీస్..!

**- హైవేకే పరిమితమైన పెట్రోలింగ్..:**

పెట్రోలింగ్ చేయాల్సిన వాహనాలు ప్రధాన దారులకే పరిమితం కావడంతో పట్టణ శివారు ప్రాంతాల్లో సరైన పెట్రోలింగ్ వ్యవస్థ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రధాన రోడ్డులోని మద్యం దుకాణాలను రాత్రి 10గంటలకు బంద్ చేయించినా జిల్లాకేంద్రంలో బెల్టుదుకాణాలు మధ్యరాత్రి రెండు గంటల వరకు తెరిచే ఉండటం గమనార్హం. ఇదెక్కడి న్యాయమని పోలీసులు మద్యం దుకాణాలను బంద్ చేసినప్పుడు బెల్టుషాపులను ఎందుకు బంద్ చేయించారని పట్టణ వాసులు పోలీసుల తీరుపై విమర్శలకు తావిస్తుంది. బిట్ పోలీసులు పాయింట్ బుక్కులు ఉన్నవరకు వెళ్లడమే జరుగుతుందని, ఆయా పాయింట్ బుక్కు పరిసరాలలో సరైన పెట్రోలింగ్ లేదని, పోలీస్‌శాఖ ఏర్పాటు చేసిన ట్యాబ్‌లో గంటకొక ఫోటో అప్‌లోడ్ చేయడమేనని పలువురు వాపోతున్నారు.

**- జోరుగా బైకర్స్ హల్‌చల్..:**

గత నెలరోజులుగా జనగామలో బైకర్స్ హల్‌చల్ చేయడం చర్చనీయాంశంగా మారింది. పోలీసులు ఉన్నారా లేరా అనే విధంగా కొంతమంది యువకులు వారి బైక్‌లతో ప్రధాన రోడ్లతో పాటు పోలీస్ కార్యాలయాల ముందునుంచే రేసింగ్‌లకు పాల్పడుతూ గల్లీల్లో దావత్‌లు చేసుకుంటూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అయినప్పటికీ పోలీసులు వారిపై సరైన చర్యలు తీసుకోవడంలేదని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.

**- పోలీస్‌శాఖ పనితీరుపై ఇంటలిజెన్స్ ఆరా..:**

జనగామలో పోలీసుల పనితీరుపై ఇటీవలే చోటు చేసుకుంటున్న పరిణామాలను జిల్లా ఇంటలిజెన్స్ విభాగాలు దర్యాప్తు ముమ్మరం చేస్తున్నట్లు సమాచారం. జిల్లాకేంద్రంలో జరుగుతున్న దొంగతనాలు పోలీస్‌సేవలపై ఇంటలిజెన్స్ ఆరా తీస్తున్నట్లు సమాచారం.

# చిరు ధాన్యాల సాగువైపు అన్నదాతల చూపులు

అనే ప్రైవేటు లెక్చరర్, రైతు కరోనా కష్ట కాలంలో తమ వృత్తికి సంబంధించిన విషయంలో కాలేజీలు నడవక పోవడం లాంటి పరిస్థితులు ఎదుర్కొని ఆర్థికంగా ఇబ్బంది పడటం లాంటి సంఘటనలు ఎదురుకావడంతో తనకున్న వ్యవసాయ భూమిలో గతంలో బాస్మతి రకం వడ్లను ఎలాంటి రసాయనిక ఎరువులు వాడకుండా పండించి కాస్తంతా ఆర్థికంగా నిలదొక్కుకున్నారు. ఈ నేపథ్యంలో చిరు ధాన్యాల వైపు మిగతా రైతులు అవగాహన కల్పించేందుకు ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో ఈ ఏడు పచ్చ, తెల్ల జొన్నల సాగును తన రెండు ఎకరాల వ్యవసాయ భూమిలో సాగు చేశారు. ఇదే గ్రామానికి చెందిన పిట్టల రాజారాం సైతం తన ఎకరన్నర వ్యవసాయ భూమిలో పజ్జొన్న సాగును సాగు చేయడంతో ఈ ఇరువురి రైతుల చేనును చుట్టుపక్కల గ్రామాల రైతులు తిలకించి పాత రోజులు గుర్తుకు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ పజ్జొన్న పంటకు పెట్టుబడి తక్కువ, దిగుబడి ఎక్కువ రావడం, కీటక బాదలు తక్కువగా ఉండటం రసాయనిక ఎరువులు వాడటంలాంటివి లేకపోవడం, తక్కువ సాగునీరుతో ఎక్కువ సాగుబడి రావడం లాంటి ఫలితాలు వస్తున్నాయని రైతులు పేర్కొన్నారు. మార్కెట్‌లో పచ్చా తెల్ల జొన్నలకు ఐదు వేల నుండి ఆరువేల వరకు క్వింటాకు పలకడం జరుగుతుందని అన్నదాతలు పేర్కొన్నారు. ఈ సాగుబడి పంట మార్పిడి విధానం ద్వారా చేయడం జరిగిందని మిగతా తోటి రైతు సోదరులు సైతం చిరు ధాన్యాల సాగువైపు మొగ్గు చూపాలని వారు కోరారు. వ్యవసాయ శాఖాధికారులు సైతం రైతన్నలకు ఈ చిరుధాన్యాల సాగు చేసేవిధంగా ఎప్పటికప్పుడు క్షేత్రప్రదర్శన రైతులకు అవగాహన కల్పించే విధంగా చూడాలని రైతులు కోరారు. ప్రస్తుతం సమాజంలో పది మందిలో ఆరుగురికి మధుమేహం(షుగర్) వ్యాధితో బాధపడుతున్న విషయం తెలిసిందే. అలాంటి వారి కోసం ఆరోగ్యవంతులు సైతం ఈ చిరుధాన్యాలు ఔషదంతో పాటు అమృతంలా ఉపయోగపడుతాయని పలువురు పేర్కొన్నారు. ఏదేమైనప్పటికి పంటమార్పిడి విధానానికి అనుకూలంగా పంటలు పండించాలని వారు తెలిపారు.

**రసాయనిక ఎరువుల వాడకానికి స్వస్థి: రైతు లెక్చరర్ భూస రాంమూర్తి....**



కరోనా కష్టకాలంలో ప్రత్యామ్నాయ పంటల వైపు తన దృష్టి చాలించానని ఇందులో భాగంగా చిరు ధాన్యాల ఉపయోగాన్ని సంపూర్ణ అవగాహన చేసుకోవడంతో ఈ పంటలను మనమే సాగు చేసి ఇతరులకు అందించే విధంగా చూడాలనే సంకల్పంతో ఈ పచ్చ, తెల్లజొన్న పంటను తనకున్న రెండు ఎకరాలలో సాగు చేస్తానని నల్లబెల్లి రైతు లెక్చరర్ భూస రాంమూర్తి తెలిపారు.

**ప్రభుత్వం నుండి ప్రోత్సాహం కావాలి: రైతు రాజారాం...**



అన్నదాతలకు చిరు ధాన్యాలు సాగు చేసేందుకు ప్రభుత్వం అవగాహన కల్పించడంతో పాటు ప్రోత్సాహం కల్పించాలని పెట్టుబడి సాగునీరు, తక్కువతో ఈ చిరు ధాన్యాలు పండించవచ్చని ప్రస్తుత మార్కెట్‌లో చిరు ధాన్యాలకు బలే గిరాకి ఉండటంతో కీటకాల భారీ నుండి ఈ పంటకు ఎలాంటి నష్టం లేదని నల్లబెల్లి రైతు పిట్టల రాజారాం పేర్కొన్నారు.

# చోరీల నిర్మూలనకు వ్యక్తిగత జాగ్రత్తలు అవసరం

**వరంగల్ క్రైం ప్రభాతవార్త మే 17:**

సమిష్టి కృషితో వ్యక్తిగత జాగ్రత్తలతో చోరీలను నేరాలను నియంత్రించ వచ్చని వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి.రంగనాథ్ పిలుపునిచ్చారు. నేరాల నియంత్రణలో భాగంగా బుధవారం కమీషనరేట్ పరిధిలోని నగర శివార్ల కాలనీల ప్రజలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పోలీస్ కమీషనర్ ఎవి.రంగనాథ్ పాల్గొని మాట్లాడుతూ చోరీలు లేదా నేరాలు నియంత్రించాలంటే ప్రజల్లో అవగాహన ఉండాలని అన్నారు. ఇందుకోసం పోలీసులు తెలిపే ముందస్తు చర్యలు అవసరాల నిమి త్తం ఇతర ప్రాంతాలకు వెళ్లేముందు, ఖరీదైన నగలు బంగారం నగదు డబ్బు లు బ్యాంక్ లాకర్లో భద్రపరుచుకోవాలని ఇంటితో పాటు కాలనీ పరిసరాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తప్పని సరిగా ఇంటి ప్రక్కల వారితోపాటు స్థానిక పోలీసులకు సమాచారం ఇస్తే ప్రత్యేకంగా పెట్రోలింగ్ నిర్వహించ బడుతుందని తెలిపారు. పాలవాడికి పేపర్ వాడికి వద్దని చెప్పాలని వీలైతే ఇంటిలో ఒకరు ఉండేలా చూసుకోవాలని ఇంటి ప్రధాన ద్వారంకు కర్టెన్లు వేయాలని ఇంటిలో లైట్ వేసి ఉంచాలని చోరీలు రాత్రివేళల్లో కాకుండా పగలు కూడా జరుగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు మురళీధర్, కరుణాకర్, అబ్దుల్ బారి, ఎసిపిలు శ్రీని వాస్, తిరుమల్, డెవిడ్ రాజు, ఇన్స్‌పెక్టర్లు ఎస్సైలు పాల్గొన్నారు.

# జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

జిల్లాలో పెంబర్తి నుంచి కరుణాపురం వరకు విస్తరించి ఉన్న జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి సంబంధిత అధికారులతో సుదీర్ఘంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎనిమిది ప్రమాద స్థలాలను గుర్తించామని, అధిక శాతం వ్యతిరేక దిశలో వాహనదారులు రావడం, నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు క్రాస్ చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. జనగామ సెంటర్ నుంచి నెల్లుట్ల ఫ్లై ఓవర్ నుంచి మొండ్రాయి వరకు పెంబర్తి, చాగల్లు, చిన్నపెండ్యాల, కరుణాపురం, స్టేషన్‌ఘన్‌పూర్, పల్లగుట్ట, రాఘవాపూర్ తదితర ప్రదేశాలలో ప్రజల సౌకర్యార్థం స్పీడ్ బ్రేకర్లు, జీబ్రా క్రాసింగ్‌లు, సైన్‌బోర్డులు, సీసీకెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్ల భవనాల శాఖ పంచాయతీరాజ్ రోడ్ల విస్తరణశాఖ, జాతీయ రహదారుల విభాగం, మున్సిపల్ రోడ్ల విస్తరణ శాఖ, పోలీస్, రవాణా శాఖ, ఆర్‌టీసీ, 108, సంబంధిత విభాగాలు కలిసి రహదారుల వెంబడి ప్రమాద స్థలాలను గుర్తించి నివారణకు చర్యలు తీసుకోవాలని హైవేలపై ఉన్న యూటర్న్‌లను మాత్రమే ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు. రోడ్ల వెంబడి ఇబ్బందికరంగా ఉన్న ముళ్ల పొదచెట్లను తొలగించాలని పంచాయతీరాజ్ శాఖను, రోడ్లపై ఉన్న చెక్డ్యాంలను చిన్న కల్వర్టులను మరమ్మతులు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. సమావేశంలో నేషనల్ హైవే ఈఈ అధికారి విద్యాసాగర్, ఆర్ అండ్ బి ఈఈ సిహెచ్.హసేన్, స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ ఏసీపీలు రఘుచందర్, దేవేందర్‌రెడ్డి, రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రజిత, ఆర్‌టీసీ డీఎం జ్యోత్స్న, పంచాయతీరాజ్ డీఈ నేషనల్ హైవే కన్సల్టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్లాట్ల దందా...



**భూపాలపల్లి, మే17, ప్రభాతవార్త**

జిల్లా కేంద్రం పేరు చెప్పి కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు భవిష్యత్‌లో మీరు కొనుగోలు చేసిన భూములు అధిక ధరలు పలుకుతాయని నమ్మబలుకుతూ ప్లాట్ల దందాను జోరుగా సాగిస్తున్నారు. ఓ వైపు సింగరేణి కార్మికులు, మరో వైపు కేటీపిపి ఉద్యోగులు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో గల పంట భూములను ఎటువంటి అనుమతులు లేకుండా లే అవుట్ చేసి ప్లాట్లుగా మార్చి అధిక ధరలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. భూపాల పల్లి పారిశ్రామిక ప్రాంతంలో ప్రధానంగా అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతి నిధులు వెంచర్‌లు చేయటం ఇక్కడ చర్చనీయాంశంగా మారింది. సింగరేణి కార్మికులు, జెన్‌కో ఉద్యోగులకు భవిష్యత్‌ను చూపిస్తూ అరచేతిలో వైకుంఠం చూపెడుతూ గజంకు 6 నుండి 20 వేల వరకు అమ్మి మోసం చేస్తున్నారు. పంట భూములను అతి తక్కువ ధరలకు రైతుల నుండి కొనుగోలు చేసి వెం చర్‌లుగా మార్చి బోర్డులు పెట్టి విక్రయాలు చేస్తున్న క్రమంలో సర్వే నెంబర్‌లలో తేడాలు రావటం వివాదాలకు దారి తీసిన సంఘటనలు అనేకం ఉన్నాయి. వివాదాస్పదంగా మారిన భూ సమస్యల విషయంలో పంచాయ తీలు, పోలీస్‌స్టేషన్‌లను ఆశ్రయించి వెంచర్‌లలో కొనుగోలు చేసిన విక్రయ దారులు నష్టపోతున్నారు.

**ఇష్టారాజ్యంగా........**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంతో పాటు బాంబులగడ్డ, వెంకటేశ్వ ర్‌నగర్, మంజూర్‌నగర్, పుల్లూరిరామయ్యపల్లి, కొంపల్లి శివారు, 8 ఇంక్ల యిన్ కాలనీ రోడ్డు కుందూర్‌పల్లి, చెల్పూర్ వంటి ప్రాంతాల్లో అనేక మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ వ్యాపారంను ఇష్టారాజ్యంగా సాగిస్తు న్నారు. కొంత మంది అనుమతులు తీసుకొని ప్లాట్లు విక్రయాలు చేస్తుండగా, మరి కొంత మంది అనుమతి లేకుండా వెంచర్‌లు చేసి బ్రోచర్‌లు తయారు చేసి అమ్మకాలు యదేచ్ఛగా చేపడుతున్నారు. గతంలో ఈ ప్రాంతం వెను కబడి ఉండగా నేటు మండల, నియోజక వర్గం, జిల్లా కేంద్రం కావటంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు అడ్డదారిలో అక్రమాలకు పాల్పడుతూ ప్లాట్ల విక్రయాలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. లే అవుట్ చేసిన ప్లాట్లలో నిభందనల ప్రకారం రోడ్లు ఇతర వసతులు, సౌకర్యాలు కల్పించాల్సి ఉండగా తుతూ మంత్రంగా చేపడుతున్నారు. ప్లాట్లు అమ్మే వరకు ఇది చేస్తాం....అది చేస్తాం అంటూ కనీసం రోడ్లు, సైడు కాల్వలు సైతం నిర్మించ కుండా నిభందనలకు విరుద్దంగా అమ్మకాలు చేయటం పరిపా టిగా మారిం ది. ఇందుకు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం సపోర్టు చేయటం వారి వ్యాపారం మూడు పూవులు, ఆరు కాయలుగా సాగుతున్నది.

**మున్సిపాలిటి పరిధిలో 13 అక్రమ వెంచర్లు........**

భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలో 57 ఎకరాల్లో 13 వెంచర్లు నిభందనలకు విరుద్దంగా వెలిసాయి. సరే నెంబర్ 143లో గుడ్ మార్నింగ్ స్కూల్ దగ్గర రెండు ఎకరాల్లో ఒకటి, 8 ఇంక్లయిన్ రోడ్‌లో సర్వే నెంబర్ 172, 173లో రెండు ఎకరాల్లో ఒకటి, సర్వే నెంబర్ 174, 175 కుందూర్‌పల్లి గ్రామంలో రోడ్డు పక్కన నాలుగు ఎకరాల్లో మూడు చోట్ల, సర్వే నెంబర్ 181లో 5 ఎకరాల్లో కుందురుపల్లిలో ఒకటి, సర్వే నెంబర్ 309, 310, 319, 320 ఏఎస్ఆర్ గార్డెన్స్ వెనకాల 25 ఎకరాల్లో మూడు, సర్వే నెంబర్ 146లో సన్‌వ్యాలీ స్కూల్ దగ్గర 14 ఎకరాల్లో మూ డు, సర్వే నెంబర్ 361లో భాస్కర్‌గడ్డలో 5 ఎకరాల్లో ఒకటి వెంచర్‌లను అక్రమంగా, నిభందనలకు విరుద్దంగా తయారు చేసి అమ్మకాలు చేస్తున్నారు. నిబందనలు పాటించని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు మున్సిపాలిటి అధికారులు గతంలో నోటీసు ఇవ్వటం జరిగింది. కాని మున్సిపాలిటికి దరఖాస్తు చేసుకోకుండా వెంచర్లు చేసే క్రమంలో మున్సిపాలిటికి చెందిన అధికారులు ఎందుకు అడ్డుకోలేక పోయారు అనే విషయంలో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రియల్ ఎస్టేట్ వారితో కుమ్మక్కు కావటం వలన పనులు పూర్తి చేసి అమ్మకాలు సైతం చేసిన క్రమంలో సర్వత్రా విమర్శలు రావటంతో ఇప్పుడు దిద్దుబాటు చర్యలకు ముందుకు రావటం సర్వత్రా ఆరోపణలు వస్తున్నాయి.

**అక్రమ వెంచర్‌లలో ప్లాట్లు కొనుగోలు చేయరాదు....ఇంచార్జ్ కమీషనర్ అనిల్‌కుమార్..**



భూపాలపల్లి పట్టణంలో అక్రమంగా 57 ఎకరాల్లో 13 వెంచర్లు నిభందనలకు విరుద్దంగా, ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసి ప్లాట్లు విక్రయాలు చేస్తున్నారు. వాటికి మున్సిపాలిటి అనుమతులు లేవు. ప్లాట్లు కొనుగోలు చేస్తే రిజిస్ట్రేషన్ కాబడదు. అక్రమ వెంచర్‌లలో ప్లాట్లు కొనుగోలు చేసపి ఇబ్బంది పడవద్దు అని ఇంచార్జ్ కమీషనర్ అనిల్‌కుమార్ వెల్లడించారు.

# వెంకటాపూర్ మండలంలో సీఎం కప్ టోర్నీని ప్రారంభం

వెంకటాపురం(రామప్ప) ప్రభాతవార్త: మండల కేంద్రంలోని క్రీడా ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ ఆటల పోటీల కార్యక్రమాన్ని సోమవారం వెంకటాపూర్ ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య ముఖ్యఅతిధిగా విచ్చేసిన జడ్పిటిసి రుద్రమదేవి అశోక్, స్థానిక సర్పంచ్ అయినా మెడబోయిన అశోక్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో ఉన్న క్రీడాకారుల యొక్క క్రీడా సృజనాత్మకతను వెలికి తీసి వారిలో ఉన్న నైపుణ్యాన్ని మెరుగుపరిచే అందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ సీఎం కప్ అనే క్రీడా టోర్నీ రాష్ట్రాంతా నిర్వహించడం జరుగుతుందని, దానిలో భాగంగానే మండలంలో ప్రారంభించడం సంతోషకరమని వారు పేర్కొన్నారు. ఈ ఆటల పోటీలు ఈ నెలలో 15, 16, 17 తేదీల వరకు జరుగుతాయని, వీటిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారు జిల్లా స్థాయిలో ఎంపిక చేయడం జరుగుతుందని, వేసవికాలం కనుక క్రీడల సమయంలో మంచినీరు, భోజనాలు, మౌలిక వసతులు తలెత్తకుండా చూడాలని స్థానిక అధికారులకు వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మెడబోయిన అశోక్, ఎంఆర్ఓ మంజుల, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్, ఎంపీటీసీ పోసాల అనిత వీరమల్లు, జంగిలి రవి శ్రీలత, ఏపీఓ సునీత, ఎంపీఓ మమత, వ్యాయమ ఉపాధ్యాయుల బృందం, మెడికల్ క్యాంపు సిబ్బంది, అన్ని గ్రామ పంచాయతీల క్రీడాకారులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



గోవిందరావుపేట ప్రభాతవార్త : గోవిందరావుపేట మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన భరత్ అనే వ్యక్తి ఇటీవల మరణించగా సోమవారం ములుగు జిల్లా గ్రంధాలయ చైర్మన్ పోరిక గోవిందనాయక్ లక్ష్మీపురం గ్రామంలోని భరత్ కుటుంబసభ్యులను పరామర్శించి రూ.2వేల ఆర్థిక సహాయాన్ని చేశారు. భరత్ కుటుంబానికి అన్నివిధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా భరత్ కుటుంబసభ్యులకు మండల, గ్రామ పార్టీ శాఖ తరుపున క్వింటా బియ్యం ఇస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సాయికుమార్, ప్రధాన కార్యదర్శి నరసింహానాయక్, సర్పంచ్ వాగ, ఉపసర్పంచ్ వెంకటేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు జడల కొమురయ్య, ఉప అధ్యక్షులు సల్లూరి రామకృష్ణ, కల్తి నారాయణ, బోదబోయిన ముత్తయ్య, రమేష్, ఊకే రామారావు, గందార్ల సమ్మక్క, రామకృష్ణ, మోహన్, సతీష్, దుర్గం సత్యం, జాడి సత్యం, మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మలకు హాజరైన బీఆర్ఎస్ మండల నాయకులు



మంగపేటరూరల్, ప్రభాతవార్త : ములుగు జిల్లా మంగపేట మండలం రాజుపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ రాజుపేట గ్రామ ప్రధాన కార్యదర్శి అయిన నిమ్మలగడ్డ ప్రవీణ్ మాతృమూర్తి విజయరాణి ఇటీవల మృతిచెందింది. ఈ తరుణంలో సోమవారం జరిగిన విజయరాణి దశదినకర్మలకు బీఆర్ఎస్ పార్టీ జిల్లా, మండల నాయకులు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా జీవైవిద్య డైరెక్టర్ కర్రీ శ్యాంబాబు, మండల నాయకులు మాలికంఠ శంకర్, చిట్టిమల్ల సమ్మయ్య, పబ్బోజు సత్యనారాయణ, చల్లగురుగుల తిరుపతి, రాజమల్ల సుకుమార్, కొమురం నర్స య్య(టీచర్), రాజసాహెబ్, కర్రీ శ్రీను, మలాపురం గ్రామకమిటీ అధ్యక్షుడు తుక్కని శ్రీనివాస్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీవారి,, యూత్ నాయకులు బోడ శ్రీను, జానపట్ల విష్ణు, కత్తిగూడెం గ్రామం సోషల్ మీడియా ఇంచార్జ్ గంధం కిషోర్, కూకట్ల శ్రీను, జీ.వెంకన్న, ఎస్.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## 19 న ములుగులో జాబ్ మేళా

### నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా ఉపాధి అధికారి కుమార స్వామి



ములుగు, మే 17, ప్రభాతవార్త : ములుగు జిల్లా కేంద్రంలో ఈ నెల 19న జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నట్లు ములుగు జిల్లా ఉపాధి అధికారి కుమార స్వామి తెలిపారు. ములుగు జిల్లా మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా లోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేటు రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు ఈ జాబ్ మేళాను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇట్టి ఉద్యోగాలకు పదవ తరగతి, ఇంటర్ ఆపైన చదివిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. సుస్థిర ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ పదవ తరగతి ఆ పైన 18-28 మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రూ. 15 వేలు / 30, మియాపూర్ హైదరాబాద్. డిగ్రీ, ఎంబీఏ, బిటెక్ 18-28 మార్కెటింగ్ మేనేజర్ రూ. 18 వేలు / 10, ఇంటర్, డిగ్రీ, ఎంబీఏ 18-28 లేడీ టెలికాలర్స్ రూ. 10 వేలు / 5 అర్హతలు అని తెలిపారు. అసక్తి అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు తమ బయోడేటా తో పాటు, విద్యార్హతల సర్టిఫికేట్ ్స జిరాక్స్ కాపీలతో తేదీ 19 న ఉదయం 11 గంటలకు ములుగు జిల్లా ఉపాధి కార్యాలయం లో జరిగే జాబ్ మేళాకు హాజరుకావాలని ఆయన కోరారు. వివరాల కోసం 8297338888 సెల్ నెంబర్ ద్వారా సంప్రదించవచ్చునని ఆయన పేర్కొన్నారు.

## బంధాలు, బంధుత్వాలే మనిషికి బలం

### ములుగు సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్

ములుగు, మే 17, ప్రభాతవార్త : బంధాలు, బంధుత్వాలే ప్రతి మనిషికి బలమని ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. ములుగు మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో మంగళవారం రాత్రి సబ్ రిజిస్ట్రార్ ఆధ్వర్యంలో బలగం సినిమా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామస్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ నాగరిక సమాజంలో బిజీ జీవితాన్ని గడుపుతూ నేటితరం ప్రజలు బంధాలను మర్చిపోతున్నారని, ఎంత స్థాయికి ఎదిగిన బంధాలు, బంధుత్వాలే మనకు బలం, బలగమని ఆమె తెలిపారు. తెలంగాణ యాస, భాషాను పల్లె జీవనాన్ని తలపిస్తూ కుటుంబాలలో ఉన్న చిన్న చిన్న మనస్పర్థాలను కళ్లకు కట్టినట్లు బలగం సినిమాలో చూపించారని అన్నారు. మనిషికి ఆస్తులు, అంతస్తులు, పగలు, కోపాలు, ద్వేషాలు అవేవి మన వెంటరావని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హట్కర్ కల్పన రూప్ సింగ్, గ్రామ పెద్దలు దొంతి ప్రతాప్ రెడ్డి, దొంతి రాంరెడ్డి గ్రామస్థులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు



## ఘనంగా ప్రారంభమైన సీఎంకప్ క్రీడా సంబురాలు

### -గ్రామీణ క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరచాలి

### -సీఎం కప్ క్రీడల మండల చైర్మన్ సూడి శ్రీనివాసరెడ్డి



గోవిందరావుపేట, ప్రభాతవార్త : తెలంగాణ గ్రామీణ క్రీడాకారులు అద్భుతమైన ప్రతిభను కనబరచాలని సీఎం కప్ క్రీడల మండల చైర్మన్ ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సీఎం కప్ తెలంగాణ క్రీడా సంబురాలను ఎంపీపీ శ్రీనివాసరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ క్రీడాకారులు వారిలో దాగి ఉన్న అద్భుతమైన ప్రతిభను వెలికి తీసేందుకు సీఎం కప్పు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. యువతీ, యువకులు తమ త్రిభను వెలిసి తీసేందుకు ఈ మండల స్థాయి క్రీడలు ఉపయోగించుకుని జిల్లా స్థాయిలో అటు నుండి రాష్ట్ర ఆస్థయిలో రాణించి కప్పు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఏ లోటు లేకుండా అదికారులు నిరంతరం చూసుకుంటారని, ఎలాంటి సమస్యలు లేకుండా మానసిక ఒత్తిడి లేకుండా ఉల్లాసంతో క్రీడల్లో రానించాలని సూచించారు. వ్యవసాయంతో పాటు క్రీడలు కూడా అవసరమేనని యువత గుర్తించాలని అన్నారు. మొదటి రోజు కబడ్డీ, వాలీబాల్ క్రీడలలో కబడ్డీ నుండి 11 టీంలు వాలీబాల్ నుండి 10 టీములు పాల్గొన్నట్లు వ్యాయామ ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఆర్డీవో నాగపద్మ, తహసిల్దార్ అల్లం రాజకుమార్, ఎస్సై సీహెచ్ కరుణాకర్‌రావు, ఎంఈవో గొంది దివాకర్, ఎంపీవో సాజిదాబేగం, సర్పంచ్‌లు ఎంపీటీసీలు, పీఈటీలు పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతులకు కాంగ్రేస్ నాయకుల పరామర్శ

### అగ్ని ప్రమాదంలో నష్టపోవడం బాధాకరం

### నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

### కిసాన్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్



ములుగు, మే 17, ప్రభాతవార్త : ములుగు మండలంలోని భూపాల్ నగర్ గ్రామంలో మంగళవారం ప్రమాదవశాత్తు మొక్కజొన్న పంట దగ్ధం కాగా, కాంగ్రేస్ పార్టీ ములుగు జిల్లా సమన్వయ కమిటీ మరియు కిసాన్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు బుధవారం వెళ్లి దగ్ధమైన పంటను పరిశీలించి బాధిత రైతులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు వెంటనే పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుతా ్వనికి నివేదిక పంపి రైతులను ఆదుకోవాలని తెలిపారు. లేని పక్షంలో ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట రైతుల పక్షాన పోరాటం చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రేస్ జిల్లా నాయకులు బానోత్ రవిచందర్, కిసాన్ కా ంగ్రేస్ ప్రచార కార్యదర్శి నూనేటి శ్యాం, ఎంపీటీసీ మావురపు తిరుపతి రెడ్డి, నల్లెల భరత్ కుమార్, సోమిశెట్టి బక్కయ్య, గోదాల శ్రీనివాస్ రెడ్డి, కొలిపాక సాంబయ్య, సింగరబోయిన సమ్మయ్య, నోరా వేణు, గుండా విష్ణు, పంట నష్టపోయిన రైతులు పత్తిపాక కుమారస్వామి, గొర్రె భద్రయ్య, గొర్రె సంతోష్, అలువాల ప్రతాప్, దాసరి కుమార స్వామి, గోదల లింగారెడ్డి, పత్తిపాక సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు తస్లీమా పరామర్శ

వెంకటాపూర్, మే 17, ప్రభాతవార్త : మండలంలోని రామంజపురం, పాలంపేట గ్రామాలలో సామర్ల పోషయ్య, ముసిగుంపుల సుధాకర్ లు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ బుధవారం ఆయా గ్రామాలకు చేరుకొని మృతుల చిత్రపటాలకు నివాళులర్పించి, తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్త ్ం చేసి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**-ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి...**

**-జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి...**



**టేకుమట్ల, మే 17, ప్రభాతవార్త**

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించే కోసం దోహదపడతాయని టేకుమట్ల ఎంపిపి రెడ్డిమల్లారెడ్డి జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డిలు బుధవారం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గ్రామీణ క్రీడలను వెలులోకి తెచ్చే కోసం ఈ వేసవి సెలవుల్లో విద్యార్థిని విద్యార్థులు యువతకు ఈ నెల 15 నుంచి 17 వరకు సీఎం కప్ ఆటల పోటీలను అన్ని మండల కేంద్రాలలో ఆయా గ్రామాల యువకులను జట్లుగా ఏర్పాటు చేసి క్రీడలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు గ్రామీణ యువతలో ఉన్న సృజనాత్మతకు గుర్తించడం కోసం గ్రామీణ ప్రాంత క్రీడోత్స వాలను నిర్వహించాలనే ఉద్ధేశంతో మూడు రోజుల క్రీడా పోగ్రామ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామీణ యువత మండల స్థాయి జిల్లా స్థాయిలో క్రీడల పట్ల మెలకువలతో ఆటలు ఆడుతూ మండల జిల్లా రాష్ట్ర స్థాయి క్రీడల్లో గెలుపొంది మండలము జిల్లా పేరు నిలబోట్టడం కోసం కృషి చేయాలని వారన్నారు. మూడు రోజుల నిర్వహించిన క్రీడా పోటీలలో క్రీడాకారులందరూ చక్కటి ప్రతిభను కనబరిచి క్రీడలలో చురుకుగా పాల్గోన్నారని క్రీడాకారులందరూ క్రీడల్లో ప్రతిభను కనబరిచి అత్యంత స్థాయికి ఎదగాలని వారన్నారు అథ్లేటిక్స్ విభాగంలోని 100 మీటర్ల పరుగు పందెం గాను ప్రథమ బహుమతి ఎం గణేష్ పండిగిపల్లి ద్వితియ బహుమతి రుత్విక్‌రెడ్డి మందలూరిపల్లి 400 మీటర్ల పరుగు పందానికి గాను ప్రథమ బహుమతి ఏ శ్రీనివాస పెద్దంపల్లి ద్వితీయ బహుమతి రుత్విక్‌రెడ్డి మందలూరుపల్లి వాలీబాల్ ప్రథమ బహుమతి పంగిడిపల్లి జట్టుకు ద్వితీయ బహుమతి గర్మిళ్ళపల్లి జట్టుకు కబడ్డీ ప్రథమ బహుమతి రాఘవపూర్ జట్టుకు ద్వితీయ బహుమతి రాఘవరెడ్డిపేట జట్టుకు ద్వితీయ బహుమతి పంగిడిపల్లి జట్టులు బహుమతులు గెలుపొందారని బహుమతులు గెలుపొందిన జట్టుకు ప్రజాప్రతినిధులు అధికారులు చేతుల మీదుగా ప్రధాన ఉత్స వం చేశారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి టేకుమట్ల ఎస్సై చల్లరాజు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్ మండల విద్యాశాఖ అధికారి కోడెపాక రఘుపతి ఎంపిఓ సురేష్ స్థానిక సర్పంచ్ చింతలపల్లి విజయ స్వామి రావు, సర్పంచులు పొలాల సరోత్తంరెడ్డి చదువు మంధుర మహేందర్‌రెడ్డి అడగాని లతా రామారావు, నామని రాజేందర్, మిట్టపల్లి వనమ్మ చంద్రయ్య ఎంపిటిసిలు ఆది సునిత రఘు, ఏనుగు తిరుమల లచ్చిరెడ్డి పెరిమాళ్ళ చంద్రకళ మొగిలి ఎంపిడివో కార్యాలయ సిబ్బంది పంచాయితీ కార్యదర్శులు పీఈటీలు క్రీడాకారులు తదితరులు పాల్గోన్నారు.

## భద్రాద్రి రామయ్యకు భారీగా విరాళాలు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి బుధవారం భారీగా విరాళాలు సేకరించారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా కొత్తగూడెంకు చెందిన సాయిలక్ష్మణ్‌రావు, నాగకమల దంపతులు దేవస్థానం ఆద్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి రూ.50వేలు, గోశాలకు రూ.50వేలు మొత్తం ఒక లక్ష రూపాయలను దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికి అందజేశారు. అదేవిధంగా కొత్తగూడెంకు చెందిన రాజ్యలక్ష్మీ దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి రూ.1లక్షల విరాళాన్ని సమర్పించారు. బుధవారం శ్రీస్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన వీరు దర్శనానంతరం ఈ విరాళాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా దేవస్థాన ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాదాలు వితరణ గావించారు.

## అగ్నిబాధిత కుటుంబాలకు రెడ్‌క్రాస్ చేయూత

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలంలోని పెద్ద కమలాపురం గ్రామంలో ఇటీవల అగ్నిప్రమాదం సంబవించి సర్వం కోల్పోయిన కంగాల నాగరాజు, కంగాల వీరయ్య కుటుంబాలకు భద్రాచలం రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో చేయూతనందించారు. తూరుబాక గ్రామంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఒక్కొక్క కుటుంబానికి రూ.12వేల విలువ చేసే నిత్యావసర సరుకులు రెడ్‌క్రాస్ ప్రతినిదులు అందించారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఎల్.కాంతారావు, పీ.దేశప్ప, సుధాకర్‌రెడ్డి, చావా లక్ష్మీనారాయణ, పీ.వెంకట్‌రెడ్డి, పీ.రాజారెడ్డి, ఏ.జగదీష్, సిద్దులు, బోనగాల లింగయ్య, ఎల్.ఎం.బీ.సూర్యనారాయణ, గొంది నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## భూనిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి



**భూపాలపల్లి, మే17, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 02 ఆకుదారివాడ, ఫక్కిర్‌గడ్డ భూనిర్వాసితులకు నష్టపరిహారం అందజేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ సింగరేణి అధికారులను కోరారు. బుధవారం భూపాల పల్లి ఏరియా పర్యటనకు వచ్చిన సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికే శ్రీనివాస్‌కు జనరల్ మేనేజర్ కార్యాలయంలో కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ

గత కొన్ని సంవత్సరాలుగా భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించటంలో సింగరేణి సంస్థ జాప్యం చేస్తుందని, దీంతో ఆయా కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

అంతే కాకుండా దుమ్ము, దూళీ మూలంగా అనారోగ్య పాలవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోల రాయమల్లు, ఎండి యాకుబ్, దేవర ముత్తు పాల్గోన్నారు.

## తెలంగాణ ప్రజలను మాటలతోనే మభ్యపెడుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వం

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండలం, కృష్ణసాగర్ పంచాయతీ దేవయ్య గుంపు గ్రామంలో పర్యటించిన బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గంపూడి కృష్ణారెడ్డి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కనితి కృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కనితి కృష్ణ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది బిఆర్ఎస్ పార్టీ. అప్పులు తప్ప అభివృద్ధి కనిపించడం లేదు. ఈ బిఆర్ఎస్ ప్రభుత్వా నికి ఓటుతోనే బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వబడుతుంది. అభివృద్ధి ఫలాలు కాంగ్రెస్ తోనే సాధ్యమని, కాంగ్రెస్ పార్టీ మాటలతో పూటలు గడపదని చేతలతో చూపిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మడకం దేవయ్య, మడక మోజస్, మడివి గంగయ్య యువకులు పాల్గొన్నారు.






## టీసీఎల్ క్రికెట్ లీగ్ విజేతకు బహుమతులు

**మల్హర్‌రావు, మే17, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన తాడిచర్లలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న టీసీఎల్ క్రికెట్ లీగ్ సీజన్ 4 విజేతలకు బుధవారం సర్పంచ్ సుంకరి సత్యనారాయణ, ఎంపిటీసీ రావుల కల్పనమొగిలి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ పోటీల్లో విన్నర్‌గా కోట రవి ఫ్యాన్స్, రన్నర్‌గా రామిడి రవి ఫ్యాన్, మ్యాన్ అఫ్‌ది మ్యాచ్‌గా అల్లం కిరణ్ నిలవగా బహుమతులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇందారపు చంద్రయ్య, వేలు మల్లేష్, బండి రాజయ్య, రామిడి గట్టయ్య, అర్నీ ఉదయ్ పాల్గోన్నారు.

## డీసీసీ అద్యక్షునికి సన్మానం



**మల్హర్‌రావు, మే17, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రేస్ పార్టీ అద్యక్షులుగా రెండవ సారి ఎన్నికైన అయిత ప్రకాష్‌రెడ్డిని బుధవారం మండల యూత్ కాంగ్రేస్ నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అద్యక్షుని నియామకంకు కృషి చేసిన ఏఐసిసి కార్యదర్శి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రేస్ అద్యక్షుడు గడ్డం క్రాంతి, నాయకులు బొబ్బిలి రాజు, ఉదయ్, రామిడి సతీష్ పాల్గోన్నారు.

## వదూవరులను ఆశీర్వదించిన సునిల్‌రెడ్డి



**మల్హర్‌రావు, మే17, ప్రభాతవార్త**

మండలంలోని అన్‌సాన్‌పల్లి గ్రామంలో బుధవారం జరిగిన వివాహ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు చందుపట్ల సునీల్‌రెడ్డి హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్కా మోహన్‌రావు, నాంపల్లి రమేష్, ఉడుముల విజయరెడ్డి, లావుడియా శ్రీనివాస్, భూక్యా నరేష్, రాజ్‌కుమార్, శ్రీధర్, తరుణ్, శ్రీనివాస్, రుపెన్ తదితరులు పాల్గోన్నారు.

# యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులందరినీ రెగ్యులరైజ్ చేయాలి




**ఎడ్యుకేషన్ కేయూ, మే17 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలో 12విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి బుధవారం కేయూ పరిపాలన భవనంముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేయూ కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్ కుమార్‌లోధ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 12విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1335మంది కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 2015సంవత్సరంలో యూనివర్శిటి కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్‌కు సంబంధించిన పూర్తి వివరాలను సర్క్యులర్ రూపంలో తీసుకోవడం జరిగింది కానీ ఈరోజు వరకు కూడా రెగ్యులరేషన్ కాకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యూనివర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో కేయూ కాంట్రాక్టు లెకర్చర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్‌డి.ప్రసాద్, డా.నాగయ్య, డాక్టర్ మధుకర్‌రావు, గోపీనాథ్, డా.కృష్ణ, జరుపుల చందులాల్, డా.నరసిం హులు, గడ్డం కృష్ణ, డా.రాధిక, డా.వినీత, డా.కొమురయ్య, డా.నరసింహులు, చీకటి శ్రీనివాస్, చాడ స్వామి, ప్రియాంక, దామోదర్, సురేష్ పాల్గొన్నారు.




## కేయూ అభివృద్ధిలో ప్రతీ ఒక్కరు భాగస్వాములై ఉండాలి

**-కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్**

**ఎడ్యుకేషన్ కేయూ, మే17 ప్రభాతవార్త :**

కేయూ అభివృద్ధిలో ప్రతీ ఒక్కరు భాగస్వాములై ఉండాలని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. కేయూలో బుధవారం సెమినార్ హాల్‌లోజరిగిన కార్యక్రమంలో కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ ఉద్యోగస్తులతో మాట్లాడుతూ విశ్వవిద్యాలయం అనేది ఇది ఏ ఒక్కరిది కాదని, ప్రతీ ఒక్కఉద్యోగికి సంబంధించింది కాబట్టి ప్రతీ ఉద్యోగి యూనివర్శిటీ ఎదుగుదలలో భాగస్వాములై ఉండాలని అన్నారు. అప్పుడే యూనివర్శిటీ ఎదుగుదుందని తెలిపారు. మనకు 25, 26, 27తేదీలలో న్యాక్ బృందం వస్తుందని కనుక ముందస్తుగా మన పనులను ఏవిధంగా చేయాలో చెప్పారు. కిందిస్థాయి నుంచి మొదలు కొని పై స్థాయి అందరూ సమయ స్ఫూర్తితో వ్యవహరించాలని, యూనివర్శిటీ అంచలంచెలుగా ఎదగాలని ఎదుగుదల కోరకునే వారిలో మీతోపాటు నేనుకూడా ఉంటానని తెలిపారు. అందరు కలిసికట్టుగా ఉన్నట్లయితే ముందు తరాల వారికి మార్గం చూపిన వారిగా ఉంటామని చెప్పారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ టి.శ్రీనివాసరావు ఐక్యూ ఏసీ డైరెక్టర్ వి.నరసింహచారి, నాన్‌టీచింగ్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## మిత్రునికి ఆర్థిక సహాయం అందించిన ఎస్ఎస్‌సి క్లాస్‌మేట్స్



**రాయపర్తి, మే 17, ప్రభాతవార్త**

రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో ఎనబోతుల శ్రీనివాస్ రావు(దుర్మికి) కుమారుడు ఎనబోతుల అజయ్ (34) ఇటీవల బ్రెయిన్ స్టోక్‌తో మరణించగా బుధవారం అజయ్ దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని అజయ్ కుమార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి 65000 రూపాయలు ఆర్థిక సహాయం అజయ్ ఎస్ఎస్‌సి క్లాస్‌మేట్స్ 2002-2003 బ్యాచ్ అందించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ విజయ, జి అనిత, ఎస్ సంధ్యారాణి, జి మంజుల, ఎస్ సురేష్, బి రాజేష్, ఆర్ రాజు, సిహెచ్ రాజు, కే రాజు, జి యాకయ్య, జి రవి, ఎస్ రవీందర్, ఆర్ విష్ణు, జి అనిత తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏకాంతం గౌడ్

**పర్వతగిరి, మే 17, ప్రభాతవార్త**

హైదరాబాద్‌లోని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యాలయంలో గౌరవనీయులు శ్రీ పల్లె లక్ష్మణ్ రావు గౌడ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వారి చేతుల మీదుగా శ్రీ పట్టాపురం ఏకాంతం గౌడ్‌ని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మరియు వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జిగా నియామిస్తూ నియామక పత్రాన్ని బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మొగుళ్ళ అశోక్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ గౌడ్, రాష్ట్ర



ఉపాధ్యక్షులు, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు జేరిపోతుల వెంకన్న గౌడ్, తెలంగాణ గౌడ సంఘం మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు గడ్డమీది అనురాధ గౌడ్, ఉపాధ్యక్షురాలు తిగుల్ల శోభ, పానీయాల మమత మరియు ప్రజ్వల, శైలజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు వాయిదా

**ఎడ్యుకేషన్ కేయూ, మే17 ప్రభాతవార్త :**

కేయూ పరిధిలో ఈనెల 22నుంచి జరగనున్న డిగ్రీ నాల్గవ, ఆరవ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేస్తున్నట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్యా పి.మల్లారెడ్డి తెలిపారు. వాయిదా వేసిన రెండవ, నాల్గవ ఆరవ సెమిస్టర్ పరీక్షలు జూన్ 13నుంచి ప్రారంభమవుతాయని అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు ఆచార్య జె.మధుకర్, డాక్టర్ ఎ.నరేందర్ సంయుక్తగా తెలిపారు.






## క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి

**-ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి**

**రాయపర్తి, మే 17, ప్రభాతవార్త**

క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయనీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో తెలంగాణ క్రీడా మైదానంలో తెలంగాణ ప్రభుత్వ నిర్వహిస్తున్న సీఎం కప్ 2023 క్రీడలలో భాగంగా 3వ రోజు వంకుతోడు వర్సస్ జగన్నదపల్లి గ్రామాలలో జరుగుతున్న వాలీబాల్ ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయనీ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులను వెలికి తీసేందుకు సీఎం కప్ క్రీడలు నిర్వహిస్తుందని అన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను జిల్లా స్థాయికి పంపాయించడం జరుగుతుందని అన్నారు. క్రీడాకారుల ఉత్తమ ప్రతిభ కనబర్చి మండలానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎంపీడీఓ జి కిషన్, తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ, ఎస్ఐ బండారి రాజు, ఎంపీవో రామ్మోహన్, మండల నోడల్ అధికారి గారే కృష్ణ మూర్తి, ఏపివో కుమార్ గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఉండటి సతీష్, సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షుడు రెంటాల గోవర్ధన్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, క్రీడాకారులు, మహిళా క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు ఎరబ్రెల్లి స్వర్ణకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**రాయపర్తి, మే 17, ప్రభాతవార్త**



కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలుగా నూతనంగా ఎన్నికైన ఎరబ్రెల్లి స్వర్ణకి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం హన్మకొండలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, మండల సీనియర్ నాయకులు మచ్చ నిలయ్య, గుడి రామచంద్రా రెడ్డి, కుందూరు విక్రమ్ రెడ్డి, మునవాత్ రవి నాయక్, మునావత్ వెంకట్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడం.. కథ కంచికేనా..!

**-ఆ ఫంక్షన్ హాల్‌కు అనుమతే లేదు..**

**-పంచాయతీ నోటీసులు... పోలీసులకు ఫిర్యాదులు.. బేఖాతరు..**

**-చర్యలకై అధికారుల తాత్సర్యం ఎందుకో...?**



నర్సంపేట, మే 17, ప్రభాతవార్త

నర్సంపేట- వరంగల్ ప్రధాన రహదారిపై అనుమతి లేకుండా నిర్మాణం చేపడుతున్న ఓ ఫంక్షన్‌హాల్‌పై అధికారులు చర్యలు లేకుండా పోయాయి. ఒక వైపు ఎస్సారెస్పీ కాల్వ ఆక్రమించి నిర్మాణం చేయగా మరోవైపు ఆర్అండ్‌బి రోడ్డుకు చెక్‌డ్యామ్ లేకుండా అక్రమ నిర్మాణం కొనసాగుతున్నప్పటికి అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెలువడుతున్నాయి. అక్రమ నిర్మాణంపై మొదటి సారి స్పందించిన అధికారులు సందర్శించి పనులు నిలిపివేయాలని ఆదేశించారు. ఆ తర్వాత పట్టించుకు పోవడం వెనుక మతులబ్ ఏమిటో అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఫంక్షన్‌హాల్ నిర్మాణం చేపడుతున్న వ్యక్తి ఇప్పటి వరకు ఎలాంటి దరఖాస్తు కూడా చేసుకోలేదు. మండలంలోని రాములునాయక్‌తండా గ్రామ పంచాయతీ పరిధిలో కొనసాగుతున్న ఈ ఫంక్షన్‌హాల్ నిర్మాణానికి ఇప్పటి వరకు ఎలాంటి దరఖాస్తు చేయలేదు. అనుమతులు లేవంటూ నిర్మాణం నిలిపివేశారు. పంచాయతీ అధికారులు మూడు దఫాలుగా నోటీసులు జారీ చేశారు. అయినా నిర్మాణం మాత్రం ఆగడం లేదు. నిర్మాణం చివరి దశకు చేరుకుంటుందని పలువురు అంటున్నారు. అదేవిధంగా కాల్వను ధ్వంసం చేసి అక్రమ నిర్మాణం చేపట్టడంపై ఇంజనీరింగ్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిర్మాణ ప్రదేశాన్ని సందర్శించిన పోలీసులు విచారణ చేపట్టారు. చట్టప్రకారం చర్యలు తీసుకోవడంలో మాత్రం అన్ని శాఖల అధికారులు వెనుకడుగు వేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. నిత్యం వరంగల్ నుంచి నర్సంపేటకు ఇదే రహదారి గుండా విధులకు వస్తూ వెళుతున్న పంచాయతీ అధికారులు ఇరిగేషన్ శాఖ అధికారులు అటువైపుగా కన్నెత్తి చూడకపోవడం శోచనీయం. ఫంక్షన్‌హాల్ నిర్మాణం చేపట్టడానికి నిబంధనల ప్రకారం తొలుత గ్రామ పంచాయతీకి అనుమతి కోసం ఆన్‌లైన్‌లో టిపిసిపికి దరఖాస్తు చేసుకోవాలని డ్యాక్యుమెంట్లలో పేర్కొన్న ప్రకారం భౌతికంగా స్థలం ఏమేరకు ఉందో టిపిసిపి పరిశీలించనున్నారు. ఫంక్షన్ హాల్ నిర్మాణానికి దరఖాస్తు దారుడు నిర్మాణ ప్రమాణాలు, కనీస వసతులు పార్కింగ్ స్థలం కేటాయిస్తున్నాట్లు మ్యాప్ డిజైన్‌లో పేర్కొనవల్సి ఉంటుంది. అనుమతికై తగిన ఆధారాలు డిక్లరేషన్ ఇవ్వాలి. నిర్మాణ ప్రదేశం వద్ద ప్రధాన రోడ్డు కాల్వలు ఉన్నట్లయితే ఆయా శాఖల అధికారులచే ఎల్ఓసి తీసుకోవాల్సి ఉంటుంది. నిబంధనలను అనుసరించి జెక్‌బ్యాక్‌గా నిర్మాణం చేపట్టాలి. ఇందుకు భిన్నంగా ఫంక్షన్‌హాల్ భౌతికంగా చూసినట్లయితే ఒక వైపు ఎస్సారెస్పీ డీబీఎం 45/1 పిల్ల కాల్వ ఆక్రమణ మరోవైపు ఆర్అండ్‌బి ప్రధాన రహదారికి చెక్‌బ్యాక్ కాకుండానే నిర్మాణం కొనసాగుతుంది. ప్రధాన రహదారి సెంటర్ నుంచి 75 అడుగుల చెక్‌బ్యాక్ నిబంధన అనుసరిస్తే ఫంక్షన్‌హాల్ గోడ వరకు వస్తుందని ఇక పార్కింగ్ ఎక్కడ ఉందో తెలియని పరిస్థితి ఈ నిర్మాణం కోసం ఇప్పటి వరకు దరఖాస్తు కూడా చేయలేదని పంచాయతీ కార్యదర్శి శ్రావణ్‌కుమారి చెప్పారు. మూడు దఫాలుగా నోటీసులు ఇచ్చామని అయినా ఫంక్షన్‌హాల్ నిర్మాణం చేసిన డాక్టర్ నుంచి ఎలాంటి స్పందన లేకుండా పోయిందని తెలిపారు. మరోవైపు ఎస్సారెస్పీ ఇంజనీరింగ్ అధికారులు ఏకంగా కాల్వ ఆక్రమణపై పోలీసులకు ఏఇ కిరణ్మయి ఫిర్యాదు చేశారు. 20 రోజులు అయినా చట్ట ప్రకారం చర్యలు తీసుకోలేదు. ఇప్పటికైనా జిల్లా అధనపు కలెక్టర్ డిపిఓ, ఇంజనీరింగ్ ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణంపై చర్యలు చేపట్టాలన్నారు.

## ఉప్పరపల్లిలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

చెన్నారావుపేట, మే 17, ప్రభాతవార్త



మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ మేరకు చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, సొసైటి వైస్ చైర్మన్ వంశీ, ఎంపిటిసి విజేందర్‌రెడ్డిలతో కలిసి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అందుబాటులో వచ్చేటువంటి కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలన్నారు. మధ్య దళారీలను నమ్మి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం విధించిన ధర మేరకే కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు అందె వెంకటరాములు, మంతూర్తి అన్వేష్, సొసైటి సిబ్బంది రమేష్ తదితరులు ఉన్నారు.

## పలు ఇండ్లలో పట్టపగలే చోరీ

చెన్నారావుపేట, మే 17, ప్రభాతవార్త



దొంగలు పట్టపగలే పలువురు ఇండ్లలోకి చొరబడిన సంఘటన మండల కేంద్రం చెన్నారావుపేటలో నెలకొంది. బాధిత కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చెన్నారావుపేట గ్రామ ఉప్పరపల్లి రోడ్డులో ఉన్నటువంటి వజ్జంతి సారంగం కుటుంబ సభ్యులు మంగళవారం దైవదర్శనం వెళ్లారన్నారు. రాత్రి ఇంటికి వచ్చే సరికే ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయన్నారు. ఇంట్లోకి చొరబడిన గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో నగదు రూపాయలు 20వేలతో పాటు 30 కిలోల బియ్యం ఎత్తుకెళ్లారన్నారు. సమీపంలో ఉన్నటువంటి బొంత సురేష్ కిరాణం షాపు ఇంటిలో పట్టపగలే చోరికి పాల్పడ్డారన్నారు. శుభకార్యం నిమిత్తం కుటుంబ సభ్యులు వెళ్లగా వచ్చే సరికే తలుపులు తెరిచి ఉన్నాయన్నారు. ఇంట్లో ఉన్న నగదు రూపాయలు 7వేలతో పాటు అరతులం బంగారు వస్తువులు పోయాయన్నారు. కాగా మండల కార్యాలయం సమీపంలో ఉన్నటువంటి పబ్బతి అరుణ ఇటీవలే తీర్థయాత్రలకు వెళ్లిందరన్నారు. మంగళవారం రాత్రి ఇంటికి రాగానే తలుపులు తెరిచి ఉన్నాయన్నారు. ఇంట్లో ఉన్న బీరువా సైతం పగలగొట్టారన్నారు. ఇంట్లో కొన్ని వస్తువులు ఎత్తుకెళ్లారన్నారు. కాగా జరిగిన ఘటనపై బాధితులు పోలీసులను ఆశ్రయించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

# నర్సంపేట వార్త

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రమును ప్రారంభించిన ఎంపిపి



నర్సంపేట, మే 17, ప్రభాతవార్త

నర్సంపేట మండలం మహేశ్వరం గ్రామంలో ఎస్ఈఆర్‌పి డిఆర్‌డిఏ నుండి మహేశ్వరీ గ్రామ ఐక్య సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రమును ఎంపిపి కళావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రభుత్వం రైతులు పక్షపాతి అన్నారు. ప్రభుత్వం వరిధాన్యంకు మద్దతు ధర ఏ గ్రేడ్‌కు 2060, కామన్ గ్రేడ్‌కు 2040 రూపాయలు కల్పిస్తుందన్నారు. తేమ శాతం 17 శాతంకు లోబడి ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు. రైతులు కల్లాల్లో ఆరబెట్టిన, ఎండబెట్టిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొని రావాలని సూచించారు. ధాన్యాన్ని మధ్య దళారులకు అమ్మి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఓపినింగ్ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కవిత, ఎంపిడిఓ శ్రీనివాస రావు, డిప్యూటీ తహసీల్దార్, ఎంఆర్ఐ, రైతు బంధు కో ఆర్డినేటర్ జైపాల్ రెడ్డి, ఆదర్శ రైతులు, వార్డ్ మెంబర్స్, ఎంఎస్ ఓబి సభ్యులు, గ్రామ సంఘాల ప్రతినిధులు, బిఆర్ఎస్ రైతులు, సీసీ వనమ్మ, ఏపిఎం మహేందర్, ఏఈఓ అశోక్, గ్రామస్తులు, పత్రిక మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో శారీరక దారుఢ్యం పెంపొందుతుంది



దుగ్గొండి, మే 17, ప్రభాతవార్త

క్రీడలతో శారీరక దారుఢ్యం పెంపొందిస్తుందని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో సీఎం కప్ ఆటల పోటీల ముగింపు సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలతో మానసిక ఉల్లాసం స్నేహభావం పెంపొందుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కబడ్డీ ఆటలను అనగారకుండా చూసుకోవాలన్నారు. క్రీడాకారులు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఆటలతో భవిష్యత్తులు మంచి మార్గాన్ని చూపిస్తుందన్నారు. యువతీ, యువకులు చెడు మార్గాలకు వెళ్లకుండా క్రీడల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు, షీల్డ్‌లు సర్టిఫికేట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, ఎంపిడిఓ కృష్ణప్రసాద్, స్థానిక సర్పంచ్ పూస సమత రాజు, సొసైటి చైర్మన్ సుకినె రాజేశ్వర్‌రావు, ఎంపిటిసిలు పిండి. కుమారస్వామి, మాలోతు చంద్రునాయక్, మామునూరి సుమన్, బండి జగన్నాథం, ఎంపిఓ శ్రీధర్‌గౌడ్, కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు రారెడ్డిరాంరెడ్డి, మల్లికార్జున్, పాఠశాల ప్రిన్సిపాల్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## విధులు నిర్లక్ష్యం చేస్తున్న పశు వైద్యాధికారులు

**జిల్లా వెటర్నరీ అధికారి ఆకస్మిక తనిఖీలో**

**వెంకటాపూర్, లక్ష్మీదేవిపేట, రామాంజపూర్ పశువుల డాక్టర్లు విధులకు దుమ్మా కొట్టిన వైనం**

**పశు వైద్యాధికారులకు మెమోలు జారీ చేసిన డివిఏహెచ్ఓ**



**ములుగు, మే 16, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండలంలోని రామంజపూర్, లక్ష్మీదేవిపేట, వెంకటాపూర్ పశు వైద్యాధికారులు తమ విధులకు దుమ్మా కొడుతున్నారు. ఎంతో బాధ్యతగా విధులు నిర్వర్తిస్తూ మూగ జీవాలకు సేవ చేయాల్సిన సంబంధిత వైద్యులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. గత కొంత కాలంగా వీరు విధులకు సరిగా హాజరు కాకపోవడం, నామమాత్రంగా వచ్చి వెళ్లడం జరుగుతుందని పలుమార్లు రైతులు పేర్కొన్నారు. ఈ క్రమంలో డిస్ట్రిక్ట్ వెటర్నరీ ఎనిమల్ హజ్బండరీ ఆఫీసర్ డా. కలకోట్ల విజయ భాస్కర్ బుధవారం మండలంలోని పశు వైద్యశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన పశు వైద్యశాలను తనిఖీ చేయగా ఆసుపత్రి మూసివేసి వైద్యులు డా. నటరాజ్ విధుల్లో లేరు. రామంజపూర్ పశు వైద్య ఉపకేంద్రానికి వెళ్లి పరిశీలించగా అక్కడ విఎల్ఓ స్వర్ణలత విధుల్లో లేరు. తదుపరి లక్ష్మీదేవిపేట పశు వైద్యశాలకు వెళ్లి తనిఖీ చేయగా అక్కడ పనిచేసే డాక్టర్ విధుల్లో లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులకు దుమ్మా కొట్టిన ముగ్గురికి మెమోలు జారీ చేశారు. జిల్లా వెటర్నరీ అధికారి నర్సాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని విద్యానగర్ పశు వైద్య చికిత్స కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేయగా డా. సుధారాణి విధులు నిర్వర్తిస్తూ ఉండగా ఆమెను శాఖా పరమైన మరియు గొర్రెల అభివృద్ధి పథకం ఎస్ఆర్డిఎస్ ప్రొగ్రెస్ గురించి వివరణ తీసుకోవడం జరిగింది. పాలంపేట గ్రామంలోని పశువైద్య ఉపకేంద్రాన్ని తనిఖీ చేయగా అక్కడ పనిచేసే వేణు విధుల్లో ఉండగా అతనిని కూడా శాఖకు సంబంధించిన వివిధ కార్యక్రమాలపై రివ్యూ తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా వెటర్నరీ అధికారి డా. విజయ భాస్కర్ మాట్లాడుతూ విధులు నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని ఆయన అన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విధుల్లో ఉండాలని, ఆసుపత్రి తెరిచి ఉండాలని, పశువులు వస్తే వాటికి చికిత్స చేయాలని తెలిపారు. విధులకు దుమ్మా కొట్టిన వారి వివరాలను జిల్లా కలెక్టర్ సమర్పించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## క్రీడాకారులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



**ఏటూర్‌నాగారం, మే 17, ప్రభావార్త:** స్థానిక జెడ్పిఎస్ఎస్ పాఠశాల క్రీడా మైదానంలో జరిగిన సీఎం కప్ క్రీడోత్సవాల ముగింపు సమావేశం సందర్భంగా బుధవారం ఏటూర్‌నాగారం బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో క్రీడా కారులకు

మజ్జిగ ప్యాకెట్లను జెడ్పిసీఈఓ ప్రసూనారాణి, సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏటూర్‌నాగారం బ్లడ్ డోనర్స్ నిర్వహిస్తున్న పలు సేవా కార్యక్రమాలను కొనియడారు. ఈ కార్యక్రమంలో ఏటూర్‌నాగారం బ్లడ్ డోనర్స్ సభ్యులు వాహిద్, గణేష్, లక్కీ, బీఆర్ఎస్ ములుగుజిల్లా మైనార్టీ అ ధ్యక్షులు ఖాజా పాషా, రామన్నగూడెం సర్పంచ్ దొడ్డ కృష్ణ, ఎంపిడిఓ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉపకేంద్రం పనులను అడ్డుకుంటున్న ఫారెస్టు అధికారులు

**-ఫారెస్టు అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి**

**-ఆవేదన వ్యక్తం చేసిన 5 గ్రామపంచాయతీల ప్రజలు**



**ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త :** మండలంలోని చిన్న బోయినపల్లి గ్రామంలో విద్యుత్ ఉపకేంద్రం పనులను అడ్డుకుంటున్న ఫారెస్టు అదికారులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని చిన్నబోయినపల్లి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సోమవారం ఉప కేంద్రం వద్ద ఫారెస్టు అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ .. మండలంలోని చిన్నబోయినపల్లి, పెద్ద వెంకటాపురం, రాయబంధం, హనుమాన్ నగర్, శివాపూర్, గోగుపల్లి, లింగాపూర్, షాపెల్లి, దొడ్ల కొత్తూరు, దొడ్ల, మల్యాల, కొండాయి, ఐలాపూర్ తదితర మారుమూల ఏజెన్సీ గ్రామాల ప్రజలు గత 15 సంవత్సరాలుగా కరెంటు కోతలతో సతమతమవుతున్నారు. వర్షాకాలం సీజన్ వచ్చిందంటే నిత్యం కురుస్తున్న వర్షాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయి అనేక గ్రామాలు అంధకారంలో ఉండటమే కాకుండా కొన్ని గిరిజన గ్రామాలలో గిరిజన వాసులు రాత్రి వేళలో క్రింద నిద్రిస్తున్న సమయాలలో విషసర్పాలు కాటుకు బలైన సందర్భాలు సైతం ఉన్నాయని, విద్యుత్ కోతలతో సమతమవుతున్న ఆయా గ్రామాల ప్రజలు వైస్ ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి, జడ్పీచైర్మన్ ములుగు ఎమ్మెల్యే దృష్టికి పలుమార్లు తీసుకెళ్ళడం జరిగిందని, దీనిపై స్పందించిన జడ్పీ చైర్మన్ ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళి విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. సబ్ స్టేషన్ స్థలానికి సంబందించిన గ్రామస్తులు 98 సర్వే నెంబర్లు 30 గుంటల స్థలాన్ని అదికారులకు కేటాయించడం జరిగిందని, సబ్ స్టేషన్ పనులు ప్రారంబించాలని కాంట్రాక్టర్‌లకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయగా గత రెండు నెలల నుండి విద్యుత్ ఉపకేంద్రం పనులు జరుగుతుండగా ఫారెస్టు అధికారులు ఇట్టి పరిస్థితులలో పనులు చేయడానికి వీలులేదని కాంట్రాక్టర్‌లను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, గత వారం రోజుల నుండి పనులకు ఆటంకం కలిగిస్తూ అక్కడున్నటువంటి పరికరాలను వెనక్కి పంపిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని రెండు రోజులలో ఉప కేంద్రం పనులకు క్లియరెన్స్ ఇవ్వాలని లేని పక్షంలో ఈ నెల 16వ తారీఖున ఐదు గ్రామపంచాయతీలకు సంబంధిచిన ప్రజలు చిన్నబోయినపల్లి 163 జాతీయ రహదారిపై 10వేల మందితో ఆందోళణ కార్యక్రమం చేయక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు వడకాపురం సారయ్య, ఏటూరునాగారం వైస్ ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి, చిన్నబోయినపల్లి గ్రామ సర్పంచ్ చేల లక్ష్మీవినయ్, ఎం.డీ.యాకూబ్, తుమ్మ నరసింహారెడ్డి, గుంగు యాకుబ్‌రెడ్డి, దూడ సోమయ్య, గంట నారాయణ, ఎస్కే అక్బర్‌పాషా, కళ్ళ వెంకన్న, బట్టు హనుమంత్, శ్రీరామ్ నాగేంద్ర, స్వాతి, రాంరెడ్డి, వెంకన్న, శరత్, సురేష్, రవి, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రేస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడిగా పైడాకుల



**ములుగు, మే 17, ప్రభాతవార్త :** కాం గ్రేస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడిగా గోవిందరావు పేట మండలంలోని చల్వాయి గ్రామానికి చెందిన పైడాకుల అశోక్ పటేల్‌నుకాంగ్రేస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే డా. సీతక్క ఆధ్వర్యంలో నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. నిబద్ధత, కార్యదక్షత, అంకిత భావంతో పనిచేసే వ్యక్తికి, యువ నాయకుడికి జిల్లా అధ్యక్ష పదవి పగ్గాలు అప్పగించారు. జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షునిగా పైడాకుల అశోక్ పటేల్ ను ఎంపిక చేయడం పట్ల జిల్లా కాంగ్రేస్ పార్టీ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతుంది. మొదటి నుండి కాంగ్రేస్ పార్టీ కుటుంబ నేపథ్యం కలిగిన అశోక్ తండ్రి పైడాకుల క్రిష్ణమూర్తి గతంలో సీనియర్ కాంగ్రేస్ నాయకుడిగా, మండల అధ్యక్షుడిగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఈ క్రమంలో కాంగ్రేస్ పార్టీ టీపీసీసీ కార్యదర్శిగా, ఎమ్మెల్యే సీతక్కకు కుడి భుజంగా ఉంటూ ములుగు జిల్లాలో కాంగ్రేస్ పార్టీ కార్యక్రమాలు చేపట్టడంలో ముందున్నారు. జిల్లాలోని 9 మండలాల నాయకులు, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఎమ్మెల్యే సీతక్క సహకారంతో వారి సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేశారు. పార్టీ అధిష్టానం ఏ కార్యక్రమాలకుపిలుపునిచ్చిన ఆయన వెంటనే స్పందించి ఆ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో కృతార్థుడయ్యాడు. ఈ నేపథ్యంలో జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడిగా పనిచేస్తూ అనారోగ్యంతో నల్లెల కుమార స్వామి మృతి చెందడంతో ఆయన స్థానంలో పైడాకుల అశోక్‌ను నియమించారు. జిల్లా అధ్యక్ష పదవికి పలువురు పోటీకి వచ్చినప్పటికి ఎమ్మెల్యే సీతక్క జిల్లా అధ్యక్ష పదవికి పైడాకుల అశోక్ సరైనోడని పార్టీ అధిష్టానికి విన్నవించిన నేపథ్యంలో ఆయనను జిల్లా అధ్యక్షుడిగా నియమించారు. కాంగ్రేస్ పార్టీలో సామాన్య కార్యకర్తగా రంగ ప్రవేశం చేసిన ఆయన ఎన్ఎస్‌యుఐ మండల ప్రసిడెంట్‌గా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా, యూత్ కాంగ్రేస్ ములుగు అసెంబ్లీ ఇంచార్జ్‌గా, టీపీసీసీ కార్యదర్శిగా పార్టీకి సేవలందించాడు. 2019 సంవత్సరంలో జరిగిన జడ్పీటీసీ ఎన్నికల్లో గోవిందరావుపేట మండలం నుండి జడ్పీటీసీ పోటీ చేసి ఓటమిపాలయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లాలో కాంగ్రేస్ పార్టీని మరింత బలోపేతం చేస్తానని తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో జిల్లా అధ్యక్ష పదవిని కట్టబెట్టిన కాంగ్రేస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే డా. సీతక్కకు, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డికి, ములుగు జిల్లా కాంగ్రేస్ పార్టీ అనుబంధ సంఘాలకు, బ్లాక్ కాంగ్రేస్ మరియు మండల అధ్యక్షులకు, కాం గ్రేస్ పార్టీ జిల్లా, మండల, గ్రామస్థాయి నాయకులకు, ప్రజా ప్రతినిధులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**మాధరి రామయ్య**



**ఏటూర్‌నాగారం, మే 17, ప్రభావార్త:** రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ డైరెక్టర్, మాజీ ఎంపిటీసీ మాదరి రామయ్య అన్నారు. మండలంలోని దొడ్ల గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ మల్లెల ధనలక్ష్మీ, పీఏసీఎస్ సీఈఓ అల్లి గౌరమ్మ, సెంటర్ ఇంచార్జ అట్టం నాగరాజు, గద్దల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## నూనత ఎస్ఐని సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు



**ఏటూర్‌నాగారం, మే 17, ప్రభావార్త:** ఏటూర్‌నాగారరంలో నూతనంగా విధులలో నియమితులైన ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్‌ను స్థానిక బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు బుధవారం మర్యాధ పూర్వకంగా కలిసి పష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అద్యక్షులు గడదాసు సునీల్ కుమార్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి. ఖాజా పాషా, వైస్ ఎంపిపి తుమ్మ సంజీవరెడ్డి, ఎంపీటీసీలు అల్లి సుమలత శ్రీనివాస్, కుమ్మరి స్వప్న చంద్రబాబు, మేడారం ట్రస్టు బోర్డు డైరెక్టర్ సప్పిడి రాంనర్సయ్య, మండల సోషల్ మీడియా ఇంచార్జి జాడి భోజారావు, వివాలాల రాంబాబు, జె. కృష్ణ, నాగరాజు, శ్రీనివాస్, కొండాయి చిన్న, తాళ్లపల్లి మోహన్ పాల్గొన్నారు.

# పోస్టులు ఫుల్...డాక్టర్లు నిల్..!

- గూడూరు సిహెచ్‌సి దుస్థితి
- సర్కారు వైద్యం ప్రశ్నార్థకం?



**గూడూరు, మే 17, ప్రభాతవార్త**

ఏజెన్సీ ప్రాంతానికి పెద్ద దిక్కుగా ఉన్న గూడూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం ద్వారా సర్కారు వైద్య సేవలు అందని ద్రాక్షగానే మారనున్నాయా అనే సందేహాన్ని ఈ ప్రాంత వాసులు వ్యక్తం చేస్తున్నారు. భారీ భవన సముదాయం ఇచ్చి, అవసరమైన అన్ని రకాల మెడికల్ ఇక్విప్‌మెంట్ అందుబాటులో ఉంచి రోగులకు వైద్యాన్నందించే డాక్టర్లను అందుబాటులో ఉంచడంలో ప్రభుత్వం చూపుతున్న సవతితల్లి ప్రేమ రోగులకు శాపంగా మారనున్నదన్న ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మెరుగైన సర్కారు వైద్యం కోసం ఏజెనీ ్స ప్రాంత వాసులు సుదూరంగా ఉన్న వరంగల్‌తో పాటు ఇటు మహబూబాబాద్, నర్సంపేట ఏరియా ఆసుపత్రులకు పరుగులు తీయాల్సిన పరిస్థితి నుండి విముక్తి లభించేలా గూడూరులో ఏర్పాటు చేసిన సామాజిక ఆరోగ్య కేంద్రం రానురాను నిరాదరణకు గురవుతున్నది. ప్రజాప్రతినిధులు, అధికారుల పట్టింపులేని ధోరణి ఇక్కడి ప్రజలకు సర్కారు వైద్యాన్ని దూరం చేసే ప్రమాదకర పరిస్థితికి దారి తీస్తున్నదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో ఇక్కడి ఆసుపత్రిలో చోటు చేసుకుంటున్న సంఘటనలు ఈ వాదనకు బలం చేకూరుస్తున్నాయి. ఒకప్పుడు పది పడకలతో కొనసాగిన గూడూరు సిహెచ్‌సి తెలంగాణ ప్రత్యేకరాష్ట్ర ఏర్పాటు తర్వాత అప్పటి వైద్య ఆరోగ్యశాఖమంత్రి చొరవతో భారీ భవన సముదాయాన్ని సమకూర్చుకోగలిగింది. ఆ తర్వాత దీనిని 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ది పరచడంతో పాటు 16 మంది వైద్యులతో కూడిన స్టాఫ్ ప్యాట్రన్‌ను ఏర్పాటు చేసారు. ఇందులో నలుగురు వివిధ వైద్య విభాగాలకు సంబంధించి 4గురు డిప్యూటీ సివిల్ సర్జన్లు, 8 మంది సివిల్ అసిస్టెంటు సర్జన్లు, ఒక డెంటల్ అసిస్టెంట్ సర్జన్‌లు ఈ ఆసుపత్రిలో అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాల్సి ఉండగా ప్రస్తుత పరిస్థితి ఇందుకు భిన్న ంగా ఉంది. తాజాగా చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో కొందరు డాక్టర్లు కౌన్సిలింగ్, పదోన్నతులు, ఉన్నత విద్య కొరకు ఆసుపత్రిని విడిచి వెళ్లగా ఒక సూపరిండెంట్‌తో కలిపి మొత్తం ముగ్గురు డాక్టర్లు మాత్రమే ప్రస్తుతం అందుబాటులో ఉన్నట్లు తెలుస్తున్నది. కోవిడ్ ముందు కోవిడ్ తర్వాత జిల్లా కలెక్టర్ల చొరవ నేపథ్యంలో ఈ ఆసుపత్రిలో ఐసియు యూనిట్, ఆపరేషన్ థియేటర్‌ను అందుబాటులోకి తెచ్చారు. ఇసిజి, ఎక్స్ రే, స్కానింగ్ వంటి సౌకర్యాలు కూడా ఉన్నాయి. అయితే అందుకు సంబంధించిన డాక్టర్లే లేకపోవడం సమస్యగా మారిందంటున్నారు. ప్రభుత ్వ ఆసుపత్రులలోనే సాధారణ ప్రసవాలు చేయాలని ప్రభుత్వం అనేక రకాలుగా చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో గూడూరు సిహెచ్‌సిలో ఇటీవల ప్రసవాల సంఖ్య కూడా పెరిగింది. కానీ ఒక గైనిక్ డాక్టర్ మాత్రమే అందుబాటులో ఉండగా అనెస్తీషియా వైపు ఎవరు లేకపోవడం ఇబ్బందికరంగా మారినట్లు తెలుస్తున్నది. ఆ గైనిక్ డాక్టర్ కూడా సూపరిండెంట్‌గా భాధ్యతలు నిర్వహిస్తుండడం గమనార్హం. వైద్య రంగ పరంగా మహబూబాబాద్ జిల్లా శరవేగంగా అభివృద్ధి సాధిస్తూ మెడికల్ కళాశాల కూడా ఏర్పాటు చేసుకున్న ఘనత ఒకవైపు ఉండగా ఏజేన్సీలో పెద్ద దికు ్కగా ఉన్న సర్కారు దవాఖానాలో ఏర్పడ్డ డాక్టర్ల కరవు అటు ప్రభుత్వాన్ని ఇటు ప్రజా ప్రతినిధులను, అధికారులను వెక్కిరిస్తున్నది. జిల్లా ఉన్నతాధికారులతో పాటు ఎమ్మెల్యే, ఎంపి వంటి వారు ఏదైనా సమస్య వచ్చినపుడే ఆసుపత్రిని సందర్శించి హడావిడి చేస్తున్నారు తప్ప ఇక్కడి సమస్యల పరిష్కారం దిశగా చర్యలు చేపట్టకపోవడం విమర్శలకు దారి తీస్తున్నది. జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల ఏర్పాటు తర్వాత గూడూరు ఆసుప త్రి మరింత అభివృద్ధికి నోచుకోనుందన్న వార్తలు వినిపించగా ఇప్పుడు ఇక్కడున్న పరిస్థితి అందుకు భిన్నంగా గోచరిస్తున్నదని ప్రజలు వాపోతున్నారు. ఆసుపత్రికి కేటాయించిన వైద్యులు కూడా ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా వ్యవహరిస్తుండడంతో ఆ ఫలితాన్ని రోగులు అనుభవించాల్సి వస్తున్నదన్న అపవాదు చోటు చేసుకుంటున్నది. ఈనెల 16న ఆసుపత్రిలో చోటు చేసుకున్న సంఘటనే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం! ఉదయం 10.30 గంటల వరకు కూడా ఓపి సేవలు ప్రారంభం కాకుండా ఉండడంతో ఓ ప్రజాప్రతినిధి జోక్యం చేసుకొని వైద్యులతో మాట్లాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. కేవలం డ్యూటీ డాక్టరు అందుబాటులో లేని కారణంగా రోగులు ఈ పరిస్థితిని ఎదుర్కోవాల్సి వచ్చిందన్న విశయం ఆ తర్వాత గానీ తెలియలేదు. అయితే ఆసుప త్రిలో ఉన్న ఇద్దరు ముగ్గురు వైద్యులే నిరంతరం డ్యూటీలు చేయాల్సిన పరిస్థితి ఉన్న కారణంగా వైద్య సేవలకు ఇలాంటి అవాంతరాలు వస్తున్నట్లు కూడా ఓ వాదన వినిపిస్తున్నది. వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో నడుస్తున్న గూడూరు సిహెచ్‌సికి సంబంధించి ఆ సంస్థ ద్వారానే డాక్టర్ల ఏర్పాటు జరగాల్సి ఉన్నట్లు తెలుస్తున్నది. వైద్య విధాన పరిషత్‌కు సంబంధించిన వైద్యులు కొందరు జిలా ్ల కేంద్రంలో అందుబాటులో ఉన్నట్లు తెలస్తుండగా వారి సేవలను ఇక్కడి ఆసుపత్రిలో వినియోగించుకునే దిశగా ఉన ్నతాధికారులు ధృష్టి సారించని పరిస్థితి నెలకొని ఉన్నట్లు తెలుస్తున్నది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, ప్రజల మేలు కోరేందుకే ఉన్నామని చెప్పుకుంటున్న ప్రజా ప్రతినిధులు గూడూరు సర్కారు దవాఖానపై తమ ధృష్టి సారించి ఏజెన్సీ వాసులకు మెరుగైన వైద్య సేవలను విస్తృత పరచే దిశగా చర్యలు చేపట్టాలని గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల వాసులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ వైద ్య పరంగా ప్రజలకు ఎన్నో రకాల సౌకర్యాలు అందుబాటులోకి వచ్చినప్పటికీ వాటిని సక్రమంగా ప్రజల సేవల కోసం వినియోగించలేని పరిస్థితి నుండి విముక్తి కలిగించి సర్కారు వైద్యం పట్ల ఏజెన్సీ వాసులకు నమ్మకం కలిగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గూడూరు సిహెచ్‌సిలో నెలకొని ఉన్న వైద్యుల కొరత సమస్యను సాధ్యమైనంత వేగంగా పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లాం: సూపరిండెంట్ వీరన్న



గూడూరు సిహెచ్‌సిలో వైద్యుల కొరత ఏర్పడుతున్న విశయం వాస్తవమేనని, ఈ సమస్య పరిష్కారం దిశగా చర ్యలు చేపట్టేందుకు జిల్లా కలెక్టర్, డిసిహెచ్‌ఓల ధృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వీరన్న తెలిపారు. వైద ్య సేవలు అందించడంలో ఆసుపత్రిలో చోటు చేసుకుంటున్న నిర్లక్ష ్యం విశయంలో విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆయన పై విధంగా స్పందించారు. రెగ్యులర్ వైద్యులు లేని కారణంగా కాంట్రాక్టు వైద్యుల సేవలు తీసుకోవాల్సి వస్తున్నదని, వారి నుండి కొన్ని సందర్భాల్లో సరైన స్పందన ఉండని కారణంగా ఇబ్బందులు తప్పడం లేదని అన్నారు. ఏజెన్సీ వాసులకు మెరుగైన సర్కారు వైద్య సేవలు అందించేందుకు గూడూరు సిహెచ్‌సిలో అన్ని హంగులు ఉన్నాయని, కేవలం వైద్యుల సంఖ్య అందుకు సరిపడలేని కారణంగా అప్పుడప్పుడు కొన్ని సమస్యలను తాము ఎదుర్కొంటున్నామని, ప్రజా ప్రతినిధులు, మీడియా ఈ పరిస్థితిని గుర్తించి తమకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

## ములుగులో కాంగ్రేస్ పార్టీ సంబరాలు

**ములుగు, మే 17, ప్రభాతవార్త :**

కాంగ్రేస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడిగా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన పైడాకుల అశోక్ పటేల్ నియామకం పట్ల ములుగు పట్ట ణంలో కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు బుధవారం సంబరాలు జరుపుకున్నారు. ములుగు పట్ట ణంలోని జాతీయ రహదారిపైన బాణాసంచాలు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్య క్రమంలో కిసాన్ కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, కాంగ్రేస్ పార్టీ ములుగు పట్టణ అధ్యక్షులు వంగ రవి యాదవ్ పాల్గొన్నారు.



## పెండింగ్ రోడ్డు పనులు వెంటనే పూర్తిచేయాలి

**ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య**



ములుగు, మే 17, ప్రభాతవార్త : జిల్లాలో ఉన్న పెండింగ్ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య, ఐటిడిఏ పీఓ అంకిత్, అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ గౌస్ ఆలం, డిఎఫ్ఓ రాహుల్ తో కలిసి ఇంజనీరింగ్ అధికారులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ శాఖల ద్వారా మంజూరైన అభివృద్ధి పనులను ఈ నెలాఖరు కల్లా పూర్తి చేయాలన్నారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, ట్రైబల్ వెల్ఫేర్, ఆర్‌డబ్ల్యుఎస్, ఇరిగేషన్ శాఖల ద్వారా మంజూరైన వివిధ పనులు త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఇప్పటి వరకు తుది దశకు చేరుకున్న రోడ్డు పనులు త ్వరగా పూర్తి చేయాలన్నారు. ఏజెన్సీ గ్రామాల్లో రోడ్డు మరమ్మతు పనుల్లో వేగం పెంచాలని తెలిపారు. పోలీస్ శాఖ కోరిన మారుమూల గిరిజన ప్రాంతాల్లో రోడ్డు మరమ్మతులు ఇదివరకు మంజూరైన వాటిని సత్వరమే పూర్తి చేయాలన్నారు. కొత్త ప్రతిపాదనలు పంపించాలని, జాతీయ రహదారులపై స్టిక్కరింగ్, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ హేమలత, పంచాయతీ రాజ్ ఈఈ దిలీప్ కుమార్, డీఈలు రఘువీర్, మోహన్ రావు, రవీందర్, సంపత్ కుమార్, ఏఈఈలు, ఏఈలు, ఫారెస్టు అధికారులు, తహసీల్దార్లు శ్రీనివాస్, నాగరాజు, మంజుల, వివిధ రేంజ్‌లకు సంబంధించిన ఎఫ్‌ఆర్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బి మంత్రిని కలిసిన సీతక్క



**ములుగు, మే 17, ప్రభాతవార్త :**

ములుగు జిల్లాలోని రోడు ్ల మరియు ఏటూరునాగారం మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని కోరుతూ ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆర్ అండ్ బి, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌లను బుధవారం హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏటూరునాగారం మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని, జంగాలపల్లి నుండి సర్వాపూర్ వరకు రోడ్డు వైండింగ్ మరియు జంగాలపల్లిలో డ్రైనేజీ పనులు, శ్రీనగర్ నుండి కొడిశల కుంట రోడ్డు, అబ్బాపూర్ సైడ్ డ్రైనేజీకి నిధులు మంజూరు చేయాలని కోరారు. మంగపేట మండలం కోమటిపల్లి నుండి కాటాపూర్ రోడ్డుకు పూర్తిస్థాయి నిధులు మంజూరు చేయాలని సీతక్క మంత్రులకు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు.

## పైడాకుల అశోక్‌ను కలిసి ములుగు నాయకులు

**ములుగు, మే 17, ప్రభాతవార్త :** జిల్లా కాం గ్రేస్ పార్టీ అధ్యక్షుడిగా పైడాకుల నియామకం కాగా ములుగు పట్టణానికి చెందిన కాంగ్రేస్ నాయకులు ఆయనను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు కాంగ్రేస్ పార్టీ ములుగు పట్టణ అధ్యక్షులు వంగ రవి యాదవ్, జిల్లా నాయకులు చింతనిప్పులు బిక్షపతి, యాసం రవికుమార్, పవుడాల ఓం ప్రకాశ్, బోయిని రాజు, కొత్తకొండ రమేష్, మాదారపు రాజు, ఓరుగంటి అనిల్, షకీల్, జాఫర్ తదిరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వచనం,

# అభివృద్ధి పనులను పర్యవేక్షించిన తూర్పు ఎమ్మెల్యే

ప్రభాతవార్త-పోచమ్మమైదాన్

కరీమాబాద్‌లోని అన్నపూర్ణ ఫంక్షన్ హాల్‌లో 39వ డివిజన్ కార్పొరేటర్ సిద్ధం రాజు మేనకోడలు నిహారిక వివాహ వేడుక వైభవంగా జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి నూతన వస్త్రాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 12 మోరీలు సమీపంలో ఉన్న చిన్న బ్రిడ్జి దగ్గర జరుగుతున్న రోడ్లు, డ్రైనేజీతో పాటు పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముష్కామల్ల అరుణ సుధాకర్, సిద్ధం రాజు, డివిజన్ అధ్యక్షుడు



మీరిపెల్లి వినయ్, సిద్ధం రాము, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడాలు దోహదం

### మాజి కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గోలి రాజేశ్వరరావు

ఏల్కతుర్తి ప్రభాతవార్త మే 17:



మండలంల కేంద్రములో స్థానిక కార్మిల్ కాన్వెంట్స్ పాఠశాలలోలో గత మూడు రోజుల నుంచి జరుగుతున్న క్రీడాలను తిలకించేందుకు సర్పంచులు ఎంపిటిసిలు ఎంపీపీలు హాజరైయ్యారు. ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులు మాట్లాడుతూ మండల కేద్రంలో కోకో కబడ్డీ వాలీబాల్ అత్యులకు సంబంధించిన క్రీడాలు పాల్గొనగా మండల కేంద్రానికి సంబంధించిన వాలీబాల్ టోర్నమెంట్లో గెలుపొదినట్లు కెప్టెన్ భోజ్జ టైమ్ వాలి బాల్ బొజ్జ శ్రీధర్ గెలుపొందారు. ఈ సందర్భంగా మీడియాకు తెలియచేస్తూ గోపాల్ గ్రామములో ఎల్కతుర్తి కి సంబంధించిన తేడాలు పాల్గొనగా 20 పాయింట్లు రాగా 10 పాయింట్లు గోపాలపురం వచ్చినట్లు పిటి ఫిజికల్ డైరెక్టర్ బాలమురళీకృష్ణ తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ రవీందర్ రెడ్డి, ఎంపీడీవో తూర్పాటి సునీత, స్థానిక ఎస్సై పరమేష్ అధ్యక్షులు జాతీయ అధ్యక్షులు గోపాల్ పూర్ మాజి మజీ సర్పంచ్ రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

## మినీ మహానాడును విజయవంతానికి కృతజ్ఞతలు

### టిడిపి రాష్ట్ర నాయకులు చిలువేరు రవిందర్

వరంగల్ ప్రభాతవార్త మే 17:



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కీర్తిశేషులు విశ్వవిఖ్యాత నటసార్వ భౌముడు పద్మశ్రీ డా. నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా వరంగల్ పార్లమెంట్ పరిదిలో ఏర్పాటు చేసిన మినీ మహానాడును విజయవంతం చేసిన టిడిపి అభిమానులకు ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతూ టిడిపి రాష్ట్ర నాయకులు చిలువేరు రవిందర్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేవారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ స్థాపించిన పార్టీకి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు స్వర్ణాంధ్ర ప్రదేశ్ రూపకర్త శ్రీ నారా చంద్రబాబు నాయుడు విజయవంతంగా కొనసాగిస్తున్నాడని మినీ మహానాడుకు ప్రజలు స్వచ్ఛందంగా కదలి రావడం ఉత్తేజాన్ని నింపిందని అన్నారు. ఇదే స్పూర్తితో ముందకు వెళ్తే టిడిపికి పూర్వ వైభవం వస్తుందని జిల్లాల నుండి కదిలిన టిడిపి భాధ్యులు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. బదవారం నిర్వహించిన మినీ మహానాడుకు వచ్చిన జనంను చూస్తుంటే ప్రజల గుండెల్లో తెలుగుదేశం జెండా పదిలంగా ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. మినీ మహానాడును విజయవంతం చేసిన జిల్లా రాష్ట్ర నాయకులు పాత్రికేయ మిత్రులు అభిమానులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## నడికూడలో నూతన ఏటిఎమ్ సేవలు ప్రారంభం

నడికూడ, ప్రభాతవార్త:



నడికూడ మండల కేంద్రంలో హిటాచి వారి ఏటిఎమ్ సేవలు బుదవారం నుండి ప్రారంభమయ్యాయి. నడికూడ బస్టాండ్ వద్ద కొత్తగా ఏర్పడిన ఏటిఎమ్ సెంటర్‌ను స్థానిక సర్పంచ్ ఊర రవిందర్ రావు ప్రారంభించారు. నూతనంగా ఏర్పడిన నడికూడ మండల కేంద్రంలో బ్యాంకింగ్, ఏటిఎమ్ సేవలు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నందున ఇపుడు హిటాచి వారి ఏటిఎమ్ సేవలు ప్రారంభమవడం శుభపరిణామం అన్నారు. 24 గంటలు సేవలు అందుభాటులో ఉంటాయని వినియోగదారులు ఉపయోగించుకోవాలని నిర్వాహకులు కొనిశెట్టి మునిందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నడికూడ మండల అద్యక్షుడు దుర్శెట్టి చంద్రమౌళి, హుజురాబాద్ నియోజక వర్గం బీఆర్ఎస్ నాయకులు తక్కళ్ళపల్లి సత్యనారాయణ రావు, సంగని వేణు, నెవరుగొమ్ముల ప్రభాకర్‌రావు, నాగమల్ల ప్రణయ్, ఫణీంద్ర, శ్రీధర్, అశోక్, ఉప్పులు కుమార్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ బస్ షెల్టర్ స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య



ప్రభాతవార్త-పోచమ్మమైదాన్

ప్రస్తుతం ఉన్న వరంగల్ బస్ స్టాండ్‌ని ఆధునికరించి కొత్త హంగులతో నిర్మించను న్న నేపథ్యంలో ప్రత్యామ్నా యంగా ప్రయాణికుల సౌకర్యర్థం ఏర్పాటు చేయనున్న బస్ షెల్టర్ స్థలాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పరిశీలించారు. 3 ఎకరాల సువిశాల స్థలంలో 75 కోట్ల రూపాయలతో త్వరలో వరంగల్ బస్ స్టాండ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరగనున్న నేపథ్యంలో ప్రయాణికుల సౌకర్యర్థం ప్రత్యామ్నాయ బస్ షెల్టర్‌ల ఏర్పాటు పైన మున్సిపల్, కూడా, రెవిన్యూ అధికారులతో కలిసి కలెక్టర్ పర్యవేక్షించి పలు ఆదేశాలు జారీ చేయడంతో పాటు ఈ నెల చివరి కల్లా ప్రత్యామ్నాయ బస్ షెల్టర్ ఏర్పాట్లు పూర్తి అవ్వాలని కూడా అధికారులను కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. బస్ షెల్టర్‌లు ఏర్పాట్లు పూర్తి అవ్వగానే ఆర్టీసీ వారు షిఫ్ట్ అవ్వాలని సూచించారు. షిఫ్టింగ్ పని త్వరగా పూర్తి అవ్వాగానే బస్ స్టాండ్ అభివృద్ధి పనులు ప్రారంభం అవుతాయన్నారు. 5 అంతస్తులతో నూతనంగా నిర్మించనున్న వరంగల్ బస్ స్టాండ్‌లో మొత్తం 32 ప్లాట్ ఫామ్‌లు, డ్రింకింగ్, సీటింగ్, పబ్లీక్ అడ్రస్ సిస్టం, కేప్టేరియా ఇలా మరిన్ని

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనికి చేసిన అధికారులు

మామునూర్ ప్రభాతవార్త మే 17:



రైతుల వద్ద నుండి వడ్లను కొనుగోలు చేస్తున్న వినాయక మ్యాక్స్ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని తనికి చేసిన జిల్లా సంబంధిత ఉన్నతాధికారులు. 17వ డివిజన్ బోల్లికుంట గ్రామంలో వినాయక మ్యాక్స్ కేంద్రం వారు రైతుల వద్ద నుండి నేరుగా ఏవిధంగా వడ్లను కొనుగొలు చేస్తున్నారో వినాయక మ్యాక్స్ కొనుగోలు కేంద్రం గురించి సంబంధిత ఉన్న తాధికారులు రైతులతో మాట్లాడి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్మించిన ధర కంటే తక్కువ ధరలు చెప్పి కొనుగోలు కేంద్రం మోసం చేస్తున్నార నే విషయాల పైరైతులతో స్వయంగా అధకారులు చర్చించారు. అలాగే వడ్ల నాణ్యత ను, సంబంధిత రికార్ణ్ లను పరిశీలించిన అనంతరం రైతులకు మంచి నీటి, ఇతర సౌకర్యాలు రైతులను అడిగి తెలుసుకున్నారు.

## మురుగు కాలువల నిర్మాణం వేగవంతం చేయాలి



### 29వ డివిజన్‌లో క్షేత్రస్థాయి పరిశీలన

### నగర మేయర్ గుండు సధారాణి

వరంగల్ ప్రభాతవార్త మే 17:

మురుగు కాలువల నిర్మాణంలో వేగం పెంచాలని వర్షాకాలం ప్రారంభం కాకముందే పనులను పూర్తి చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సధారాణి సంభందిత అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా పరిధిలోని 29వ డివిజన్ పోతన నగర్ రోడ్‌లో నిర్మిస్తున్న డ్రైవ్ నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ సంధర్బంగా మేయర్ మాట్లాడుతూ పోతన రోడ్‌లో 12వెంట్స్ నుండి మురుగు కాలువలు నిర్మిస్తున్న నేసధ్యంలో ఈ ప్రాంత సమీప కాలనీల్లో వరద నీరు నిలవకుండా సులువుగా వెల్లేలా నీటి లెవల్స్‌ను డ్రైనేజీల నాణ్యతతో నిర్మించాలని ఇంజనీరింగ్ అదికారులకు సూచించారు.

జనగామ వార్త

# జీపీ నిధులను వాడుకున్న కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

**స్టేషన్‌ఘన్‌పూర్, మే17 ప్రభాతవార్త :** గ్రామపంచాయతీకి సంబంధించిన నిధులను వాడుకున్న పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని శివునిపల్లి గ్రామ 8వార్డు సభ్యుడు బూర్ల విష్ణు డిమాండ్ చేశారు. బుధవారం బూర్ల విష్ణు స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో విలేకరులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. శివునిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గతంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన ఎస్.వెంకటకిశోర్ బదిలీపై హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం ఐనవోలు గ్రామపంచాయతీకి వెళ్లడం జరిగిందన్నారు. శివునిపల్లి జీపీలో పనిచేసిన కాలంలో అవినీతికి పాల్పడి జీపీ రికార్డులను సక్రమంగా నిర్వహించకుండా నిధులను దుర్వినియోగం చేసి నిధులను దారి మళ్లించాడని ఆరోపించారు. 2019 సంవత్సరంలో జియో కంపెనీ వారు శివునిపల్లి గ్రామంలో కేబుల్ వేసే సమయంలో సీసీరోడ్లు ధ్వంసం అయినందున అలాగే గ్రావెల్ కొరకు 2019, అక్టోబరు 14న జీపీకి 7,28,560 రూపాయల డీడీ నంబరన 910448ను వెంకటకిశోర్‌కు ఇవ్వడం జరిగిందన్నారు. కానీ దానికి సంబంధించిన ఎలాంటి ఖాలను గ్రామపంచాయతీలో జమ చేయలేదని ప్రభుత్వ బ్యాంకులో ఖాతా తెరిచి లావాదేవీలు నడపాల్సిన వెంకట కిశోర్ హన్మకొండ ములుగు రోడ్డుకు గల హెచ్‌డీఎఫ్‌సీ ప్రైవేటు బ్యాంకులో పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ శివునిపల్లి పేరుమీద 50100325220547 నంబర్‌తో ఖాతా తెరిచి లావాదేవీలు జరిపి అనేక రూపాయలను కార్యదర్శి తన సొంతానికి వాడుకున్నాడని పేర్కొన్నారు. ఈ విషయంపై జనగామ జిల్లా కలెక్టర్‌కు పంచాయతీ రాజ్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని విష్ణు అన్నారు. వెంకటకిశోర్ హన్మకొండ ములుగురోడ్డు ప్రైవేటు బ్యాంక్ హెచ్‌డీఎఫ్‌సీ బ్రాంచ్‌లో వ్యక్తిగతంగా ఖాతా ఎందుకు తెరిచారో శివునిపల్లి జీపీలో చేసిన నిధుల దుర్వినియోగంపై పై అధికారులు వెంటనే స్పందించి విచారణ జరిపి అతనిపై అతనికి భాగస్వాములైన వారిపై చర్యలు తీసుకోవాలని వార్డుసభ్యుడు కోరారు.



# ఇంగ్లీష్ భాష నేర్చుకోవడం చాలా అవసరం

**స్టేషన్‌ఘన్‌పూర్, మే17 ప్రభాతవార్త :** ఇంగ్లీష్ భాష ప్రస్తుత కాలమాన పరిస్థితుల్లో అందరికి ఎంతో అవసరమైన భాష అని ముఖ్యంగా విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు అంది పుచ్చుకునేలా దోహదం చేస్తుందని టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్‌కుమార్ అన్నారు. బుధవారం స్టేషన్‌ఘన్‌పూర్ మండలం శివునిపల్లి గ్రామంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో టీఎస్ యుటీఎఫ్ జనగామ జిల్లాశాఖ పూలే అధ్యయన వేదిక జనగామల సంయుక్తంగా నిర్వహిస్తున్న స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం టీఎస్ యుటీఎఫ్‌జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు మంగుజయప్రకాష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రంజిత్‌కుమార్ మాట్లాడారు. వారం రోజుల పాటు నిర్వహించబడే ఈ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరునుంచి పదవ తరగతుల విద్యార్థులు పెద్దసంఖ్యలో హాజరై ఇంగ్లీష్ భాష మాట్లాడడం అలవాటుగా చేసుకోవడంలో ఈ తరగతులు ఉపయోగపడుతాయని పేర్కొన్నారు. అనంతరం టీఎస్ యుటీఎఫ్‌జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు, ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాష్ మాట్లాడుతు ఈనెల 23వరకు ఉదయం 8.30గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు నిపుణులైన ఇంగ్లీష్ అధ్యాపకులతో శిక్షణ నిర్వహించబడుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి తాడూరి సుధాకర్, జిల్లా అకాడమిక్‌సెల్ కన్వీనర్ తోట వెంకటేశ్వర్లు, కోర్సు డైరెక్టర్లు గుండె కనయ్య, ఆవుల అమర్‌నాథ్, జిల్లా కార్యదర్శులు చిక్కుడు శ్రీనివాస్, మాడిశెట్టి కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి నీలకంఠం, సీనియర్‌నాయకులు గుగులోతు ఫకీర్ దాస్, యాతం రమేష్,అయిత కృష్ణమోహన్, గొడుగు గోపాలకృష్ణ పాల్గొన్నారు.




## రఘునాథపల్లి జీపీకి వైకుంఠ స్వర్ణరథం అందచేత



**రఘునాథపల్లి, మే17 ప్రభాతవార్త :** రఘునాథపల్లి గ్రామపంచాయతీకి మండలకేంద్రానికి చెందిన శ్రీ వేంకటేశ్వర ఫర్టిలైజర్ యజమాని దుద్దెల కళ్యాణి రాజేందర్ తన మామ శ్యాంశెట్టి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం సుమారు రూ.6లక్షల విలువైన వైకుంఠ స్వర్ణరథం వాహనాన్ని బుధవారం విరాళంగా అందచేశారు. గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆర్యవైశ్యసంఘం నాయకులు వార్డుసభ్యులు, గ్రామపెద్దల సమక్షంలో సర్పంచ్‌పోకల శివకుమార్ వైకుంఠ స్వర్ణరథం వాహనానికి సంబంధించిన పత్రాలను అందచేశారు. ఈసందర్భంగా వాహన దాత కళ్యాణి రాజేందర్ మాట్లాడుతూ చివరి మజిలీ ఎలాంటి ఒడిదొడుకులు లేకుండా సాఫీగా సాగేలా గ్రామస్తులకు వైకుంఠ స్వర్ణరథం ఉపయోగపడుతుందని, వాహనంలో పార్థీవ దేహం తీసుకపోయే సదుపాయంతోపాటు భగవద్గీత ఆలాపన చేసేందుకు మైకును సైతం ఏర్పాటు చేశామన్నారు. వైకుంఠ స్వర్ణరథం వాహనం అందచేసిన కళ్యాణి రాజేందర్‌ను గ్రామస్థులు అభినందించారు. కార్యక్రమంలోజడ్పీటీసీ బొల్లం అజయ్, ఎంపీడీవో హాషీం, కూర్వెళ్లపేందర్, శంకర్‌లింగం, పడకంటి రవీందర్, శ్యాంశెట్టి శ్రీనివాస్, బెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సింగపురం ఇందిర

**రఘునాథపల్లి, మే17 ప్రభాతవార్త :**



మండలంలోని గోవర్ధనగిరి గ్రామానికిచెందిన ముసిపట్ల నాగభూషణం కుమారుని వివాహం మండలకేంద్రంలోని ఏఎస్ఆర్ గార్డెన్‌లో జరగగా వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పీసీసీ కార్యదర్శి స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర వారివెంట జిల్లా నాయకులు మేకల నరేందర్, మండల పార్టీ అధ్యక్షుడు కొల్లరవిగౌడ్, మాజీ సర్పంచ్ లోనె రవి, గుగులోతు కొమురెల్లి, వల్లాల పురుషోత్తం, కొలిపాక మల్లేశ్, జీడికంటి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూంలు కేటాయించాలి

**బచ్చన్నపేట, మే17 ప్రభాతవార్త :** మండలంలోని గోపాల్‌నగర్ సర్వేనంబర్ 174లో గోపాల్‌నగర్‌లోని ఇండ్లులేనినిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టివ్వాలని సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మండల తహసీల్దార్ వినయలతకు బుధవారం వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్ మాట్లాడుతూ 174నంబరు ప్రభుత్వ భూమిలో గోపాల్‌నగర్ ఇండ్లులేని నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టించాలని కోరారు. లేనియెడల సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో గుడిసెలు వేసి పేదలకు అందిస్తామన్నారు. కార్యక్రమంలో రామల్ల అశోక్, కల్లెం రమేష్, కడకంచి బాలరాజు, గంగరబోయిన బుచ్చవ్వ, కల్లెం శైలజ, టి.యాదగిరి, నరేష్, రాజవ్వ, మణెమ్మ,ఎల్లమ్మ, గోపాల్‌నగర్ ప్రజలు పాల్గొన్నారు.

## ఇంకుడుగుంతలను వినియోగంలోకి తేవాలి



**స్టేషన్‌ఘన్‌పూర్, మే17 ప్రభాతవార్త :** ప్రిన్సిపల్ సెక్రటరీ పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి హైదరాబాద్ వారి ఆదేశానుసారం ఈనెల 17నుంచి 23వరకు ఏడురోజులు మండలంలోని ప్రతి గ్రామంలో రోజువారి దినచర్యగా బుధవారం మండలంలోని శివునిపల్లి గ్రామంలో కుంటకట్టవద్ద ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇంకుడు గుంత నిర్మాణానికి ముగ్గుపోయడం జరిగిందని ఎంపీవో సుధీర్‌కుమార్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని వీధులు, రోడ్లు శుభ్రపరచడం, మురికి కాలువలలో పేరుకపోయిన మట్టిని తొలగించడం పలు మంచినీటి పైపుల లీకేజీలు, గేట్‌వాల్వ్ లీకేజీలు గుర్తించి వాటిని మరమ్మతులు చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ పరిధిలో గల అన్ని ప్రభుత్వ కార్యాలయ ఆవరణాలను శుభ్రపరచాలని సూచించారు. గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లను వందశాతం వినియోగించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని కమ్యునిటీ ఇంకుడు గుంతలు వినియోగంలోకి తీసుకరావడానికి సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, జీపీ సిబ్బంది కృషిచేయాలని ఎంపీవో తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల ఫోరం మండల అధ్యక్షుడు తిరునగరి శ్రీకాంత్, ఏకైక వార్డుసభ్యుడు బూర్ల విష్ణు, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

## దుర్గమ్మ ఆలయంలో చోరీ

-నాలుగుతులాల బంగారం, రెండులక్షల నగదు అపహరణ

- రోజుల వ్యవధిలోనే రెండోసారి



**జనగామ, మే17 ప్రభాతవార్త :** జనగామ జిల్లాకేంద్రం బతుకమ్మ కుంటలోని దుర్గామాత ఆలయంలో భారీ దొంగతనం జరిగింది. ఈ ఘటనపై ఆలయ కమిటీ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ప్రతీరోజులా మంగళవారం రాత్రి ఆలయం గేట్లు బంద్‌చేసి బుధవారం తెల్లవారుజామున ఆలయం తలుపులు తెరిచేందుకు వచ్చేసరికి ఆలయం తాళాలు పగులగొట్టి ఉండడంతోపాటు అమ్మవారి మెడలోని నాలుగు తులాల బంగారం ఆభరణాలు, హుండీలోని సుమారు రెండులక్షల నగదును గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడినట్లు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు ఆలయంలోని సీసీ పుటేజీ ద్వారా దొంగలను పట్టుకునేందుకు క్లూస్‌టీం ద్వారా దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఈ ఆలయంలో గత కొద్దిరోజుల క్రితమే హుండీ ధ్వంసం చేసి హుండీలోని నగదును ఎత్తుకెళ్లిన సంఘటన మరువక ముందే రోజుల వ్యవధిలోనే మరోసారి దొంగతనం జరగడం గమనార్హం.

# డీసీసీ ప్రెసిడెంట్‌ని కలిసిన కర్నాటి పార్వతమ్మ

**నర్సంపేట, మే 17, ప్రభాతవార్త**

వరంగల్ జిల్లా డీసీసీ ప్రెసిడెంట్ ఎర్రబెల్లి స్వర్ణ వరదరాజేశ్వరరావుని వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరంగల్ జిల్లాకి డీసీసీ అధ్యక్షురాలుగా కాంగ్రెస్ పార్టీ ఒక మహిళకి డీసీసీ అధ్యక్షురాలుగా అధిష్టానం నిర్ణయించడం ఒక కాంగ్రెస్ పార్టీలోనే మహిళలకు ప్రధాన్యత ఇవ్వడం ఎంతో గర్వంగా ఉందన్నారు. మాకు మహిళలందరికీ ఇందుకు మహిళలందరూ ఎంతో సంతోషంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ నెంబర్ రవళి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మంతెన సునీత, వర్ధన్నపేట జిల్లా జనరల్ సెక్రెటరీ మహేంద్ర, మండల అధ్యక్షురాలు మాలతి, సంగెం మండల అధ్యక్షురాలు సంధ్య, పర్వతగిరి మండల అధ్యక్షురాలు సువర్ణ పాల్గొన్నారు.



## పాలకుర్తి వార్త

## ఘనంగా ముగిసిన క్రీడా పోటీలు



**చెన్నారావుపేట, మే 17, ప్రభాతవార్త**

మండలంలో మూడు రోజుల పాటు క్రీడా పోటీలు బుదవారం ఘనంగా ముగిసాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 15 నుండి మూడు రోజుల వరకు సీఎం కప్ క్రీడా పోటీలు స్థానిక సిద్దార్థ గురుకుల విద్యాలయంలో నిర్వహించారు. అట్టి క్రీడా పోటీల్లో పలు గ్రామాల క్రీడాకారులు పోటీపడి సత్తాచాటారు. గెలుపొందిన విజేతలకు సాయంత్రం బహుమతుల ప్రధానం చేశారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే ప్రభుత్వం క్రీడా పోటీలు చేపట్టిందన్నారు. ప్రభుత్వం క్రీడాకారులకు తగిన ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కాగా ఈ పోటీల్లో గెలుపొందిన ధర్మతండా జల్లి, ఉప్పరపల్లి, పాపయ్యపేట, చెన్నారావుపేట, గ్రామాల టీమ్‌లకు బహుమతులతో పాటు ప్రశంస పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో భారతి, ఎస్ఐ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి



**నెక్కొండ, మే 17, ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరు తమలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఎంపిపి జాటోలు రమేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం స్పోర్ట్స్ కప్ 2023 నెక్కొండ మండలంలో ఎంపిపి ఆధ్వర్యంలో నిర్వహించగా కబడ్డీకి సంబందించి అలంకానిపేట మొదటి స్థానంలో గెలుపొందింది. తోపనపల్లి రెండో స్థానంలో నిలవడం జరిగింది. వారికి ఫీల్డ్ సర్టిఫికేట్ ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి, జడ్పిటిసి, సర్పంచ్‌లు, మార్కెట్ కమిటీ చైర్మన్, ఎంపిడివో, ఎంఆర్వో, ఎస్ఐ, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, పిఈటీలు, అన్ని గేమ్‌ల్లకు సంబందించి పార్టిసిపెంట్స్ పాల్గొన్నారు. కాగా మొదటి స్థానంలో నిలిచిన అలంకానిపేట గ్రామస్తులకు సర్పంచ్ అనంతలక్ష్మిరవి, మాజీ స్టేట్ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ సూరంరాజిరెడ్డి సభ్యులను అభినందించారు.

## పసరలో నకిలీ రోగ నిర్ధారణ పరీక్ష కేంద్రం

**-అనుమతులు అర్హతలు లేకుండానే పరీక్షలు**

**-ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న లక్ష్మి ల్యాబ్ ఓనర్**



**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

పసర గ్రామంలో లక్ష్మి ల్యాబ్ పేరుతో రోగ నిర్ధారణ పరీక్ష కేంద్రం ఏర్పాటు చేసి గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహణకు సంబంధించి ఎలాంటి అనుమతులు కానీ సరైన పరికరాలు గాని ల్యాబ్ నిర్వహించడానికి నిర్వాహకుడికి ఉండవలసిన అర్హతలు లేకపోయినా లక్ష్మి ల్యాబ్ యయజమాని ధనార్జన ధ్యేయంగా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాడు. పరీక్షలు రాయడానికి అర్హత డాక్టర్లు అందుబాటులో లేకపోయినా స్థానికంగా ఉన్న కొంతమంది ఆర్ఎంపీలతో కుమ్మక్కై రోగికి పరీక్షలు అవసరం లేకున్న పరీక్షలు నిర్వహించి, అధిక మొత్తంలో రోగుల వద్ద నుండి వసూలు చేయడమే కాకుండా ఇచ్చే రిపోర్టులు తప్పుగా ఇవ్వడం వలన రోగుల ప్రాణాల మీదికి తెచ్చుకునే పరిస్థితి నెలకొంది. గతంలో గ్రామంలో అనేక సంఘటనలు జరిగాయి. కొద్దిరోజుల క్రితం ఉన్నత అధికారులకు సమాచారం ఇచ్చిన సరైన చర్యలు తీసుకోకపోవడం వలన మంగళవారం జిల్లా వైద్యశాఖ అధికారికి లిఖితపూర్వకంగా లక్ష్మి ల్యాబ్ నిర్వాహకుడిపై స్థానికులు తప్పుడు రిపోర్టులకు సంబంధించిన ఆధారాలతో ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదు దారులతో జిల్లా వైద్య అధికారి మాట్లాడుతూ.. వాస్తవాలను పరిశీలించి సంబంధిత ల్యాబ్ యజమానిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. రోగ నిర్ధారణ పరీక్షలు చేస్తూ తప్పుడు రిపోర్టులు ఇస్తున్న లక్ష్మి ల్యాబ్‌యజమాని సంపత్‌పై అధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామంలోని ప్రజలు కోరుతున్నారు.

## సిఎం కప్‌లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు

**గెలుపోటములను సమానంగా తీసుకోవాలి**

**గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్ నాయక్**

**ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్**

**ములుగు, మే 17, ప్రభాతవార్త :**

క్రీడా పోటీల్లో గెలుపోటములు సహజమని, వాటిని స్పోర్టివ్‌గా తీసుకోవాలని గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ అన్నారు. సిఎం కేసిఆర్ కప్ 2023 సందర్భంగా ములుగు మండలంలోని జాకారంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో మూడు రోజులుగా క్రీడా పోటీలను నిర్వహించారు. చివరి రోజు బుధవారం క్రీడలు ముగియగా ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ అధ్యక్షతన గెలుపొందిన క్రీడాకారులకు సర్టిఫికేట్‌లు అందజేయడం జరిగింది. ఈ క్రీడల్లో కబడ్డీ పురుషులు మొదటి స్థానం కన్నాయిగూడెం, రెండవ స్థానం దేవగిరిపట్నం, వాలీబాల్ పురుషులు మొదటి స్థానం అంకన్నగూడెం, రెండవ సా ్థనం కన్నాయిగూడెం, వాలీబాల్ మహిళలు మొదటి స్థానం మల్లంపల్లి 1, రెండవ స్థానం మల్లంపల్లి 2 గెలుపొందారు. అలాగే ఖో ఖో పురుషులు మొదటి స్థానం దేవగిరిపట్నం, రెండవ స్థానం మహ్మద్ గౌస్ పల్లె, అథ్లెటిక్స్‌లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎమ్డీ. ఇక్బాల్, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, పీఈటీలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**దుగ్గొండి, మే 17, ప్రభాతవార్త**



గ్రామీణ ప్రాంత ప్రజలు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ రేవూరి సురేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ముద్దునూరు గ్రామంలో సెర్ప్ డీఆర్‌డీఏ శ్రీరామ గ్రామైఖ్య సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దూర ప్రాంతాలకు వెళ్లి సరుకులను విక్రయిస్తే రవాణా ఖర్చులు అధికం అవుతాయన్నారు. ప్రైవేటు వ్యాపారస్తుల వద్ద సరుకులను అమ్మితే తూకంలో మోసాలు జరుగుతాయన్నారు. మద్దతు ధర ఏ గ్రేడ్‌కు రూపాయలు 2060, కామన్‌గ్రేడ్ రూపాయలు 2040 ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కొంగర అరుణ రవి, ఏపిఎం గుజ్జుల రాజ్‌కుమార్, వీవో అధ్యక్షులు బండి కల్పన, వీవో కార్యదర్శి శిరీష, సీసీ బాబు, వీవోఏ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల ధాన్యం కొనుగోలు కేంద్రమును సందర్శించిన పీఏసీఎస్ చైర్మన్

**నర్సంపేట, మే 17, ప్రభతవార్త**



వడ్ల ధాన్యం కొనుగోలు కేంద్రమును పిఏసిఎస్ చైర్మన్ మోరాల మోహన్ రెడ్డి సందర్శించారు. బుధ వారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నర్సంపేట ఆధ్వర్యంలో పిసిసి ఇటుకాలపెల్లి వడ్ల ధాన్యం కొనుగోలు కేంద్రమును పీఏసీఎస్ చైర్మన్ మోరాల మోహన్ రెడ్డి, నర్సంపేట ఏసీపీ సంపత్ రావు, సీఐ రమేష్, ఎస్ఐ మరియు కానిస్టేబుల్స్ సందర్శించారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ఉపరితల గనిలో ఉత్పత్తి సామర్థ్యంను పెంచాలి

**సమీక్షలో సింగరేణి డైరెక్టర్ శ్రీనివాస్**

భూపాలపల్లి, మే17, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 03 గనిలో ఉత్పత్తి సామర్థ్యంను పెంచుటకు చర్యలు చేపట్టాలని సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికే శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. భూపాలపల్లి ఏరియా జీఎం కార్యాలయంలో జీఎం బళ్లారి శ్రీనివాసరావు, జీఎం సిపిపి సిహెచ్ నరసింహారావు, ఇతర అధికారులతో డైరెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ పద్ధతిలో కేటికే 8వ గనిలో రోజుకు 1000 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాల్సి ఉండగా గుత్తేదారు సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేందుకు



అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. రానున్న రోజులలో వర్షాకాలానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా ప్రక్రియలు ఆగకుండా సజావుగా సాగే విధంగా ఇప్పటి నుండే ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచనలు చేశారు. ప్రమాదాల నివారణకు సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్ అమలు పరుచుకుంటూ ప్రమాదరహిత బొగ్గు ఉత్పత్తికి కృషి చేయాలని కోరారు. భూగర్భ గనుల నుండి బొగ్గును వెలికితీసిన అనంతరం ఇసుకను నింపటం కోసం ప్రత్యేకంగా టెండర్ ఇవ్వటం జరిగిందని, ఇసుక తయారీతోపాటు రవాణా విషయంలో జాప్యం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమీక్షలో ఏజీఎం రామలింగం, టి వెంకట్రామిరెడ్డి, రాజశేఖర్ హాజరు అయినట్లు అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు.

## రెండవసారి ప్రకాష్‌రెడ్డికి పదవి

భూపాలపల్లి, మే17, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా అయిత ప్రకాష్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియమించింది. ఈ మేరకు నియామకపు ఉత్తర్వులను రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ కేసి వేణుగోపాల్ ఉత్తర్వులను జారీ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్న అయిత ప్రకాష్‌రెడ్డికి మరో మారు రెండవ సారి డీసీసీ అధ్యక్ష పదవిని కట్టబెట్టారు. జిల్లాలో పార్టీ బలోపేతంతో పాటు పార్టీ అధిష్టానం సూచనల మేరకు, రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. దీంతో గుర్తించిన అధిష్టానం రెండవ సారి జిల్లా అధ్యక్ష పదవికి ఎంపిక చేసింది. తన నియామకంకు సహకరించిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రి, మంథని ఎంఎల్ఏ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, భూపాలపల్లి నియోజక వర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణరావులకు అయిత ప్రకాష్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో పార్టీ అధిష్టానం రెండవ సారి డీసీసీ అధ్యక్ష పదవిని కట్టబెట్టినందున పార్టీని జిల్లాలో ముందుకు తీసుకుపోయేందుకు కృషి చేస్తానని ప్రకటించారు. అదే విధంగా రెండవ సారి డీసీసీ అధ్యక్షుడుగా ఎన్నికైన అయిత ప్రకాష్‌రెడ్డిని జిల్లా ఉపాధ్యక్షుడు, ఉమ్మడి రాష్ట్రాల ఐఎన్‌టియుసి ప్రచార కార్యదర్శి పసునూటి రాజేందర్, ప్రధాన కార్యదర్శి అజ్మీర జంపయ్య, వెన్నపురెడ్డి మహేష్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, ఉపాధ్యక్షుడు బేతెల్లి మధుకర్‌రెడ్డి, ఐఎన్‌టియుసి భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్యతో పాటు బ్రాంచి కమిటీ శుభాకాంక్షలు తెలిపారు.

## సీఐటీయు నూతన బ్రాంచీ కమిటీ ఎన్నిక

భూపాలపల్లి, మే17, ప్రభాతవార్త



సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయు) భూపాలపల్లి బ్రాంచీ కమిటీ ఎన్నిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు సమక్షంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బ్రాంచీ కమిటీ అధ్యక్షులుగా తొగరి శ్రీనివాస్, కార్యదర్శిగా కంపేటి రాజయ్య, కోశాధికారిగా ఏసుబాబు, వైస్ ప్రసిడెంట్‌గా వంగాల రామస్వామి, కమిటీ సభ్యులుగా కించ రాము, గురవయ్య, ఎం లక్ష్మణ్, ఎస్ రాములు, పి స్వేత, ఉమారాణి, కంచు అయిలయ్య తో పాటు 11 మందితో కార్యవర్గంను ఎన్నుకున్నారు.

## సీఎం కప్ విజేతలకు బహుమతుల ప్రధానం

భూపాలపల్లి, మే17, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ 2023 విజేతలకు బుధవారం బహుమతులను ప్రధానం చేశారు. పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన పలు క్రీడలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, తహసీల్దార్ ఎండి ఇక్బాల్, ఎంపిపి మందల లావణ్యవిద్యాసాగర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మేకల మల్లేష్, పానుగంటి శ్రీనివాస్, సింగరేణి స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## ఉద్యోగ విరమణ అధికారికి సన్మానం

భూపాలపల్లి, మే17, ప్రభాతవార్త



సింగరేణి జీఎం సీపీపీగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేస్తున్న సిహెచ్ నర్సింహారావును బుధవారం భూపాలపల్లి ఏరియా యాజమాన్యం ఘనంగా సన్మానించారు. సింగరేణి కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో జీఎం సీపీపీ సిహెచ్ నర్సింహారావు దంపతులను సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికే శ్రీనివాస్, ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అధ్యక్షతన సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణిలో పలు పదవులను నిర్వహించి సింగరేణి అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన నర్సింహారావు శేష జీవితం ఆనందమయంగా ఉండాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు బండి వెంకటయ్య, ఎన్‌రామలింగం, జోతి, జీఎల్ ప్రసాద్, ఎన్‌వీరావు, అజ్మీర తుకారాం, రాజగోపాల్, డాక్టర్ పద్మజ, సురేఖ, కృష్ణప్రసాద్, రజని, మహ్మద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## విత్తన దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ అధికారుల తనిఖీ

భూపాలపల్లి, మే17, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలోని పలు విత్తన విక్రయ దుకాణాలపై బుధవారం జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు తనిఖీలు చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖ ఉన్నతాధికారుల సూచనల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా టాస్క్‌ఫోర్స్ సీఐ పులి వెంకట్ ఆధ్వర్యంలో అధికారులు పట్టణంలోని పలు దుకాణాలను పరిశీలించారు. ఈ తనిఖీలో విత్తనాలు, బిల్లులు తదితర వివరాలను దుకాణ యజమానుల నుండి వివరాలు సేకరించారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే క్రమంలో నాణ్యత ప్రమాణాలు ఉన్నాయే లేవో చూసి తీసుకోవాలని, తప్పనిసరిగా బిల్లులను తీసుకోవాలని సూచించారు.

## మృత కుటుంబానికి చెక్ పంపిణీ

భూపాలపల్లిరూరల్, మే17, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులను ఎల్లవేళలా పార్టీ అండగా ఉంటుందని టీపీసీసీ సభ్యులు గండ్ర సత్యనారాయణరావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ క్రియాశీల సభ్యత్వం కలిగి ఉన్న కమలాపూర్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి సారయ్య ప్రమాదవశాత్తు చనిపోయాడు. కాగా ఇటీవల కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్‌లో జరిగిన యువ సంఘర్షణ సభలో చెక్‌లను అందజేశారు. కాగా అట్టి చెక్‌ను బుధవారం కుటుంబ సభ్యులకు గండ్ర సత్యనారాయణరావు రూ. 2 లక్షల చెక్‌ను అందజేయటం జరిగింది. మండల పార్టీ అధ్యక్షుడ సుంకరి రాంచంద్రయ్య, తోట సంతోష్, అంబాల శ్రీనివాస్, స్వామి, రమేష్, రంజిత్ పాల్గొన్నారు.

## పోలీసుల తీరుపై బాధితుడు నిరసన

భూపాలపల్లిరూరల్, మే17, ప్రభాతవార్త



రిజిస్ట్రేషన్ చేసుకున్న ఇంటిని తనకు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఈ విషయంలో పోలీసులను ఆశ్రయిస్తే తనకు న్యాయం చేయటం లేదని పట్టణంకు చెందిన కట్కూరి రాజనర్సు అలియాస్ సురేష్ అంబేద్కర్ సెంటర్ వద్ద బుధవారం నిరసన చేపట్టారు. అంబేద్కర్ సెంటర్ వద్ద వినూత్నంగా యోగ ఆసనాలు వేస్తూ నిరసన చేపట్టగా భూపాలపల్లి ఎస్ఐ ప్రశాంత్ అక్కడికి చేరుకుని అతనిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కాగా పట్టణంలోని హనుమాన్ నగర్‌లోకు చెందిన కట్కూరి రాజనర్సు అలియాస్ సురేష్ కొంత కాలం క్రితం రాజీవ్‌నగర్‌కు చెందిన మిట్టపల్లి కుమారస్వామి వద్ద ఇంటిని కొనుగోలు చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ఇంటిని స్వాధీనం చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నందున పోలీస్ స్టేషన్‌కు వెళ్లి పిర్యాదు చేస్తే తనకు సహకరించటం లేదని ఆరోపిస్తూ ఈ నిరసన కార్యక్రమంను చేపట్టినట్లు బాధితుడు రాజనర్సు తెలిపారు. ఇదిలా ఉండగా ఇరువురు ఒకరిపై ఒకరు పిర్యాదు చేసుకోగా వారి ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రశాంత్ తెలిపారు.

## టీబీజీకేఎస్ వైస్ ప్రసిడెంట్ దళితులకు ఇవ్వాలి

భూపాలపల్లి, మే17, ప్రభాతవార్త



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ పదవిని దళితులకు ఇవ్వాలని ఎంహెచ్‌పిఎస్ అనుబంధ సింగరేణి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గడిపె చక్రపాణి డిమాండ్ చేశారు. భూపాలపల్లి ఏరియాలో 5400 మంది కార్మికులుండగా అందులో 1400 మందికి పైగా దళితులు సింగరేణిలో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. అదే విధంగా సింగరేణి వ్యాప్తంగా 18 వేల ఓట్లు ఉన్నాయన్నారు. భూపాలపల్లి ప్రాంతంలో దళిత ఉద్యోగులు ఐక్యతగా పనిచేస్తున్నారని, రానున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో మరో మారు టీబీజీకేఎస్ విజయం సాధించాలన్నా, భూపాలపల్లి ఏరియాలో ప్రాతినిధ్య సంఘంగా గెలుపొందాలన్నా దళిత నాయకునికి అట్టి పదవిని ఇవ్వాలని కోరారు. టీబీజీకేఎస్‌లో అపార అనుభవం కలిగిన, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత, బెస్ట్ సిటిజన్ ఆఫ్ ఇండియా నేషనల్ అవార్డు గ్రహిత బత్తుల వెంకటేశ్వర్లుకు అట్టి అవకాశం కల్పించాలని అన్నారు. ఇప్పటికే ఈ విషయమై భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బి వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ కెంగర్ల మల్లయ్యలను కోరటం జరిగిందని గడిపె చక్రపాణి వెల్లడించారు.

# యువతకు సిఎం కేసిఆర్ పెద్దపీట : ఎంపిపి

నెల్లికుదురు, మే 17, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, క్రీడా, విద్య, ఉద్యోగాల్లో పెద్ద పీటవేస్తున్నారని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ యువత రాణించేందుకే నేడు సిఎం కప్ పేరుతో క్రీడల్లో ఆణిముత్యాలైన యువతను వెలికితీస్తున్నారని స్థానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవివనీనరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఈ నెల 15నుండి నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. సిఎం కప్పు విజేతలు 1)కబడ్డీ పురుషులు మొదటి బహుమతి మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లికి రూ.2 వేలు నగదు, అవార్డ 2) 2వ బహుమతి మండలంలోని రాజులకొత్తపెల్లి 3) ఖోఖో పురుషులు ప్రథమ బహుమతి మండలంలోని ఆలేరు 4) ద్వితీయ బహుమతి బ్రాహ్మణకొత్తపెల్లి గ్రామం 5) ఖోఖో స్త్రీలు మొదటి బహుమతి నెల్లికుదురు, ద్వితీయ బహుమతి ఆలేరు 6) వాలిబాల్ పురుషులు మొదటి బహుమతి రత్తిరాంతండ, ద్వితీయ బహుమతి బ్రాహ్మణకొత్తపెల్లి 7) అథ్లెటిక్సు అండర్ 100మీటర్లు పురుషులు మొదటి బహుమతి ఎం ఈశ్వర్, రెండవ బహుమతి నవీన్, స్త్రీల 100మీటర్లలో మొదటి బహుమతి జి. నందిని, ద్వితీయ బహుమతి శిరిష 8) 2వందల మీటర్లు పురుషులు మొదటి బహుమతి ఏ నవీన్, రెండవ బహుమతి దేవేందర్ స్త్రీలు మొదటి బహుమతి సంగీత, రెండవ బహుమతి సోనిలు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ యోగేశ్వర్‌రావు, ఎంపిడిఒ శేషాద్రి,ఎస్సై కిరణ్‌కుమార్, ఎంఈఓ గుగులోతు రాము,వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్,స్థానిక సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి,ఎంపిటీసి పోరం మండల అధ్యక్షులు బత్తిని అనీల్,ఎంపిఒ పార్థసారధి,పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, పిఈటీలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పట్టించుకోవడంలో పాలకులు విఫలం

నర్సింహులపేట, మే 17, ప్రభాతవార్త



మండలంలోని ఉన్న సమస్యలను పట్టించుకోవడంలో పాలకులు విఫలం చెందుతున్నారని యూత్ కాంగ్రేస్ మండల అధ్యక్షులు చిర్ర సతీష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో యువజన కాంగ్రేస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ...గతంలో ఆంధ్రప్రదేష్ రాష్ట్రంలో ఉన్నప్పుడు ఏవిధంగా మండల పరిస్థితి ఉందో, బంగారు తెలంగాణలో ఏలాంటి అభివృద్ది చేయక అదే పరిస్థితి ఉందని ఎద్దెవా చేశారు. మండలానికి ఆరోగ్యకేంద్రం,జూనియర్ కళాశాల లేకపోవడం,మండల కేంద్రానికి మంజూరైన బాలికల వసతిగృహాన్ని మరిపెడలో నిర్వహించడం ఏమిటని ప్రశ్నించారు? ఇప్పటికైన పాలకులు మండల సమస్యలు పరిష్కరించాలని లేనియెడల యూత్ కాంగ్రేస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ మండల అధ్యక్షులు వెంకన్నగౌడ్, యూత్ కాంగ్రేస్ నాయకులు యాకన్న, వెంకన్న, లింగన్న,మధుసూదన్, యాకయ్య, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

నర్సింహులపేట, మే 17, ప్రభాతవార్త



అలయాల అభివృద్దికి తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషిచేస్తుందని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్రప్రధాన కార్యదర్శి అశోక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆయల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్, ఉమ్మడి వరంగల్ జిల్లా మత్స్య శాఖ అధ్యక్షులు మల్లేషం, మహాబాద్ జిల్లా అధ్యక్షులు సహదేవ్,రాజు, యాకయ్య, మండల అధ్యక్షులు మంద వెంకన్న, నీలం వెంకన్న, పడమటిగూడెం సర్పంచ్ యాదలక్ష్మి,వెంకన్న, ఉప్పలయ్య,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాధవశాత్తు మొక్కజొన్న చేను దగ్ధం

ఇనుగుర్తి, మే 17, ప్రభాతవార్త



మండల కేంద్రం శివారు అయ్యగారిపల్లికి చెందిన బానోతు రాజు,బిక్షలకు చెందిన మొక్కజొన్న చేను కంకులతో సహా ప్రమాధవశాత్తు నిపంటుకుని మొత్తం కంకులతో సహా చేనుకాలిపోయిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది.ఈ సందర్బంగా బాదితులు మాట్లాడుతూ..... తమను ప్రభుత్వం ఆదుకోవాలని భోరున విలపిస్తూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## విద్యుత్‌ఘాతంతో ట్రాక్టర్‌పై గడ్డి దగ్ధం

తొర్రూరు రూరల్, మే 17, ప్రభాతవార్త

పశుగ్రాసం కోసం ట్రాక్టర్‌పై గడ్డిని తరలిస్తున్న క్రమంలో ప్రమాధవశాత్తు విద్యుత్‌వైర్లు తగిలి గడ్డి దగ్ధమైన సంఘటన బుధవారం మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొమ్మనపల్లి పరిధిలోని భూక్యతండాకు చెందిన భూక్య బాసు పశువుల మేత కోసం తన పొలంలో ఎండు గడ్డిని ట్రాక్టర్‌పై తరలిస్తుండగా తండాలో విద్యుత్ తీగలు తగిలి మంటలు అంటుకున్నాయి. వెంటనే అప్రమత్తమైన డ్రైవర్ తండావాసుల సహకారంతో ట్రాక్టర్ ఇంజన్‌కు, డబ్బాకు పొడవాటి తాడు కట్టి ట్రాక్టర్‌ను తండా పోలిమెరకు తీసుకెళ్లాడు. దగ్ధమవుతున్న గడ్డిట్రాక్టర్‌ను ఆర్పే ప్రయత్నం చేసినా అప్పటికే డబ్బా పూర్తిగా కలిపోయింది. ప్రాణనష్టం జరుగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. ట్రాక్టర్‌లోని 250మోపుల గడ్డి, ట్రాక్టర్ డబ్బా కలిపోవడంతో రూ.50వేల మేర నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు వేడుకున్నాడు. తండాలో వైర్లు కిందకు వేళాడుతున్నా పట్టించుకున్న వారే లేరని, విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## రాజీ మార్గమే ఇరువర్గాలకు శ్రేయస్కరం

గోదావరిఖని, ప్రభాతవార్త.

రాజీ మార్గమే ఇరువర్గాలకు శ్రేయస్కరమని అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీనివాస రావు అన్నారు. బుధవారం గోదావరిఖని ఆరవ అదనపు జిల్లా న్యాయస్థానంలో నిర్వహించిన మోటార్ వాహన బీమా కేసులపై ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించి, అనంతరం మాట్లాడారు. ఇరువర్గాలు సమస్యలపై చర్చించి రాజీ కుదుర్చుకుంటే ఇరువురికి ఎలాంటి ఇబ్బంది ఉండదని, రాజీ మార్గమే రాజామార్గమని, సంవత్సరాల తరబడి కాలయాపన చేయకుండా ఇరు వర్గాలు రాజీమార్గంతో ఏకం కావాలని అన్నారు. ఈ సందర్భంగా దాదాపు ఐదు కేసుల్లో ఇరువర్గాలు రాజీ కుదుర్చుకున్నారు. జూన్ 10న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని న్యాయమూర్తి కోరారు.

# తొర్రూరు వార్త

## గౌడ సంఘం జిల్లా అధ్యక్షునిగా ముడుపుగల్లువాసి

మహబూబాబాద్ ప్రతినిధి, మే 17, ప్రభాతవార్త



మహబూబాబాద్ గౌడ సంఘం జిల్లా అధ్యక్షునిగా ముడుపుగల్లువాసి జెరిపోతుల వెంకన్నగౌడ్‌ను నియమించినట్లు అసంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణ్‌రావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నియామకమైన వెంకన్నగౌడ్ మాట్లాడుతూ.....నాపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షునిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణ్‌రావు గౌడ్, వర్కింగ్ అధ్యక్షులు మొగుళ్ల అశోక్‌గౌడ్, మాజీ జడ్పీవైస్‌చైర్మెన్ మెరుగు సత్యనారాయణలతో పాటు పలువురు గౌడ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాలోని గౌడ సంఘంనకు సంబంధించిన సమస్యలను తన గురువు ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు సహకారంతో పరిష్కరించడానికి అహర్నిశలు కృషిచేస్తామన్నారు.

## వివాహిత ఆత్మహత్య

నర్సింహులపేట, మే 17, ప్రభాతవార్త



మండలంలోని పకీరతండాలో వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి....మండలంలోని పకీరతండాకు చెందిన భూక్య రాంబాబు భార్య మౌనిక (28) ఆదనపు కట్నంకోసం భర్త రాంబాబు, అత్తామామలు బుల్లి వెంకన్నలు తరచూ వేధిస్తుండటంతో జీవితంపై విసుకుచెంది బుధవారం ఉదయం 11గంటలకు ఇంట్లో ఎవ్వరులేని సమయంలో పురుగుమందు తాగడంతో గమనించిన భందువులు, కుటుంబీకులు హుటాహుటినా ఆస్పత్రికి తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలు తండ్రి హుస్సెన్ పిర్యాదు మేరకు మృతురాలు భర్త,అత్తమామలపై కేసు నమోదు చేసిధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మంగిలాల్ తెలిపారు.

## వడదెబ్బతో మత్స్యకారుడు మృతి

తొర్రూరు రూరల్, మే 17, ప్రభాతవార్త



చేపల వేటకు వెళ్లి వడదెబ్బతో వ్యక్తి మృతిచెందిన సంఘటన బుధవారం మండలంలోని చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని గుర్తూరు గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్థుడు పెనర రాజు(30) గ్రామంలోని పెద్దచెరువులో చేపలవేటకు వెళ్లిన క్రమంలో వడదెబ్బ తగలడంతో సొమ్మసిల్లి కిందపడిపోయాడు. గమనించిన స్థానికులు తొర్రూరులోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మరణించినట్లు తెలిపారు. మృతుడికి భార్య శిరీష, ఇద్దరు కుమారులు, తల్లి యాకమ్మ ఉన్నారు. రాజు మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

# సిఎం కప్ టోర్నీ విజేతలకు ప్రశంసాపత్రాలు

గూడూరు, మే 17, ప్రభాతవార్త

సిఎం కప్ టోర్నీ క్రీడోత్సవాలలో భాగంగా మూడు రోజులుగా గూడూరులో నిర్వహించిన మండలస్థాయి క్రీడోత్సవాల్లో విజేతలైన వారిని అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రశంసాపత్రాలు అందజేసారు. ఈమేరకు బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో బుధవారం ఉదయం సర్టిఫికెట్ల వితరణ కార్యక్రమం నిర్వహించారు. మండలస్థాయి క్రీడల్లో కోకో, కబడ్డీ, వాలీబాల్ క్రీడలను నిర్వహించిన జిల్లా స్థాయికి క్రీడాకారులను ఎంపిక చేసారు. వాలీబాల్ పురుషుల్లో మచ్చర్ల విన్నర్స్ గా, కొల్లాపురం రన్నర్స్ గా, కబడ్డీలో దామరవంచ విన్నర్స్ గా, గూడూరు రన్నర్స్ గా, కోకోలో మట్టెవాడ టీంలు విన్నర్స్ గా నిలిచినట్లు పిడి రమేష్ తెలిపారు. పరుగు పందెంలో బి.తరుణ్, బి.భూమిక, బి.విష్ణు, బి.సంగీతలు నిలిచినట్లు తెలిపారు. కాగా మండలస్థాయిలో ఎంపికైన క్రీడాకారులకు ఎంపిపి సుజాతమోతీలాల్, సర్పంచ్ రమేష్‌నాయక్‌ల చేతుల మీదుగా షీల్డులు, ప్రశంసాపత్రాలు అందజేయగా ఎంపిడిఓ రోజారాణి, హెచ్ఎం కాంతారావు, పిడిలు, తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎస్ఐ దిలీప్, ఎంపిటిసి కత్తి స్వామి, పిఇటిలు పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బ్రహ్మణపల్లిలో వీక్లీ రివ్యూ మీటింగ్

మంగపేట రూరల్ ప్రభాతవార్త:



మంగపేట మండలం బ్రాహ్మణపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం వీక్లీ రివ్యూ మీటింగ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. రివ్యూ మీటింగ్‌కి డిఎంహెచ్ఓ డాక్టర్ అల్లెం అప్పయ్య, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కారం నిఖిల్‌తోపాటు హెల్త్ ఎడ్యుకేటర్ జయశ్రీ, ఏఎన్ఎంలు అరుణ, సోమలక్ష్మి, సీతారావమ్మ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహస్వామివారిని దర్శించుకున్న ములుగు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య, బ్రహ్మణపల్లి వైద్యాధికారి డాక్టర్ కారం నిఖిల్, డాక్టర్ వైశాలి దంపతులు, డాక్టర్ బొల్ల ప్రశాంతి కొండకల్లశ్రీకర్ దంపతులు, బి.జగదీష్ సౌమ్య దంపతులు, ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి బంజారా హిల్స్ డాక్టర్లు హరీష్, వీరు, డిఎంహెచ్ఓ అప్పయ్య సమక్షంలో శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానంకి ఏడు సీలింగ్ ఫ్యాన్ సమర్పించారు. డిఎంహెచ్ఓ ఆఫీస్ సిబ్బంది సురేందర్, మహేష్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పైడాకుల అశోక్‌కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

ములుగు, మే 17, ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడిగా నియామకమైన పైడాకుల అశోక్ పటేల్‌కు గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హన్మకొండలోని ఆయన స్వగృహంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలడుగు వెంకటకృష్ణ, కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, గుండెబోయిన అనిల్, గోపిదాసు ఏడుకొండలు, పెండెం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## బస్ షెల్టర్ లో వాహనాలు నిలిపితే చర్యలు తప్పవు



మల్యాల, ప్రభాత వార్త:

కరీంనగర్ – జగిత్యాల ప్రధాన మార్గంలోని మల్యాల క్రాస్ రోడ్డు వద్ద గల ఆర్టీసీ బస్సు షెల్టర్ లో నిబంధనలకు విరుద్ధంగా మోటార్ సైకిళ్ళను పార్కింగ్ చేయడం పై పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకుంటామని జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకట నరసప్ప అన్నారు. బుధవారం ఆయన బస్సు షెల్టర్ ను తనిఖీ చేశారు. బస్ షెల్టర్ ను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపడతామని అన్నారు. ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన బస్ షెల్టర్ లో ఎవరు కూడా వాహనాలను పార్కింగ్ చేయరాదని, షెల్టర్ లో ప్రయాణికులు మాత్రమే వినియోగించుకోవాలని అన్నారు. అంతేకాకుండా బస్ షెల్టర్ వద్ద ఆర్టీసీ బస్సులను నిలిపి ప్రయాణికులను బస్సులో ఎక్కించుకునేందుకు ఆదేశాలు కూడా జారీ చేస్తామన్నారు.

## ప్రయాణికులకు మరింత చేరువలో ఆర్టీసీ సేవలు

### - జగిత్యాల డిపో మేనేజర్ వెంకట నరసప్ప



మల్యాల, ప్రభాత వార్త:

ఆర్టీసీలో ప్రయాణం సురక్షితమని, భద్రతతో కూడిన ప్రయాణం ఆర్టీసీతోనే సాధ్యమని, ప్రయాణికులకు అందుబాటులో ఆర్టీసీ రవాణా సేవలను అందిస్తుందని జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకట నరసప్ప అన్నారు. బుధవారం ఆయన కరీంనగర్ – జగిత్యాల ప్రధాన మార్గంలోని మల్యాల క్రాస్ రోడ్డు కొండగట్టు స్టేజీల వద్ద బస్సుల రాకపోకలు, ప్రయాణికుల సంఖ్య, సమయపాలన, ప్రైవేటు వాహనాల నియంత్రణ, ఆర్టీసీలో ఆయా స్టేజీల వద్ద ప్రయాణికుల రాకపోకల రద్దీ వంటి అంశాలపై ఆర్టీసీ ఆధ్వర్యంలో చేపట్టిన సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాత వార్తతో మాట్లాడుతూ.... ఆర్టీసీ ప్రయాణికులకు అందుబాటులో సేవలందించేందుకు గాను త్వరలో ప్రణాళిక పరంగా ఆయా రూట్లలో ప్రయాణికుల రద్దీకి అనుకూలంగా బస్సులను నడిపిస్తామని అన్నారు. ప్రయాణికులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించకుండా సురక్షితమైన భద్రతతో కూడిన ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## అనారోగ్యంతో రైతు మృతి

### పలువురి నివాళి

గూడూరు, మే 17, ప్రభాతవార్త



గూడూరు మండల కేంద్రానికి చెందిన సీనియర్ రైతు బుర్ర లక్ష్మీనర్సింహారెడ్డి (83) అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు. పట్టణంలో సీనియర్ సిటిజన్‌గా ఉన్న లక్ష్మీనర్సింహారెడ్డి స్వాతం త్ర్య సమరయోధుల పెన్షన్ కోసం విఫలయత్నం చేసారు. ఆయన హఠాన్మరణం స్థానికులను విశాదానికి గురి చేసింది. కాగా పలువురు రాజకీయ పార్టీల నాయకులతో పాటు, రైతులు, బంధువులు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడిగా కొనసాగిన నర్సింహారెడ్డి పార్థీవ దేహాన్ని ఆ పార్టీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళీనాయక్ బృందం, కాంగ్రెస్ బ్లాక్, మండల అధ్యక్షులు నూనావత్ రమేష్‌నాయక్, కత్తి స్వామిల బృందం వేరువేరుగా సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## గుండెపోటుతో యువకుడు దుర్మరణం

కేసముద్రం, మే 17, ప్రభాతవార్త



మండలంలోని విలేజి కేసముద్రంకు చెందిన యువకుడు కందుకూరి శంకర్‌చారి(29) బుధవారం గుండెపోటుతో మృతి చెందాడు. ఓ గ్రానైట్ కంపెనీలో ఇటాచి డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న శంకర్‌చారి బుధవారం ఉదయం ఛాతిలో నొప్పితో బాధపడుతూ చికిత్స కోసం వరంగల్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లాడు, అక్కడ ఓపిలో వేచి ఉన్న సమయంలో గుండెపోటుకు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య సుప్రజ, నాలుగేళ్ల కుమారుడు నిహాన్ ఉన్నారు. శంకర్‌చారి మృతితో గ్రామంలో విశాదం నెలకొంది.

## పద్మశాలి సంఘం మహిళా అధ్యక్షురాలుగా కుసుమ రాజేశ్వరి

కొత్తగూడ, మే 17, ప్రభాతవార్త



కొత్తగూడ మండల పద్మశాలి సంఘం మహిళా అధ్యక్షురాలుగా కుసుమ రాజేశ్వరి, ఉపాధ్యక్షురాలుగా పూల సరోజన, పేరాల రాజమణి, ప్రధాన కార్యదర్శి కుసుమ రజిని, సహాయ కార్యదర్శులు మెరుగు మణెమ్మ, సామల రమాదేవి, కోశాధికారిగా దేవులపల్లి పంచాక్షరి, సలహాదారులు కుడికాల సరస్వతి, పిట్టల విమల, గోరింటాల ధనలక్ష్మి, బాసాని అరుణ, మంచికట్ల సుజాత, పిట్ట శ్రీలత, ఎన్నికల పరిశీలకుడు మండల అధ్యక్షుడు కుసుమ రాజును బాబు, కోశాధికారి దేవులపల్లి రాజు, పిట్టల సదానందం వీరి ఆధ్వర్యంలో పద్మశాలి మహిళా సంఘం ఎన్నిక నిర్వహించడం జరిగింది.

## పేపర్ లీకేజ్ విచారణను వేగవంతం చేయాలి

కేసముద్రం, మే 17, ప్రభాతవార్త

టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీ వ్యవహారంపై విచారణను వేగవంతం చేయాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ డిమాండ్ చేసారు. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిరుద్యోగుల ఆశలను అడియాసలు చేస్తూ దేశ వ్యాప్తంగా విమర్శలనెదుర్కొన్న టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీ వ్యవహారానికి సంబంధించిన విచారణను పారదర్శకంగా, జవాబుదారీ తనంగా పూర్తి చేసి ఎంతటి వారు ఇందులో భాగస్వాములై ఉన్నా వారిని చట్ట పరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. టిఎస్‌పిఎస్‌సిలో పని చేసే ఉద్యోగులు తమ స్వార్థ ప్రయోజనాల కొరకు పేపర్ లీకేజీలకు పాల్పడి అక్రమ మార్గంలో డబ్బులు సంపాదించి నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారన్నారు. ఇలాంటి వారికి సమాఖ్యతప్పు శిక్షలు పడే విధంగా వ్యవహరించిన తీరు రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతున్నదన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన విచారణ బృందం కొండను తవ్వి ఎలుకను పట్టినట్టుగా వ్యవహరించిందన్నారు. ఈ వ్యవహారంలో సిఎం నైతి బాధ్యత వహిస్తూ దోషులైన ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకొని నిరుద్యోగ భృతిని వెంటనే ప్రకటించాలని విష్ణువర్ధన్ డిమాండ్ చేసారు.

# నేర ప్రవృత్తి ఉంటే జీవితం ప్రశాంతతను కోల్పోతుంది : ఎస్పీ

**దంతాలపల్లి, మే 17, ప్రభాతవార్త**

నేర ప్రవృత్తి కలిగి ఉండే జివితంలో ప్రశాంతతను కోల్పోవల్సి వస్తుందని మహబూబాబాద్ జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ అన్నారు. బుధవారం మండలంలోని దాట్ల గ్రామంలో నేరాలు వాటి వల్ల జరిగే అనర్ధాలు, నష్టాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎస్పి పాల్గొని మాట్లాడుతూ.. దాట్ల గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా నమోదైన కేసులు తగ్గుముఖం పట్టాయన్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్నందున గోడవలకు పాల్పడి శాంతిభద్రతలకు భంగం కలిగించోద్దన్నారు. ఎవరికైనా సమస్యలుంటే 100 డయల్ చేయాలని లేదా దగ్గరలోని పోలీస్‌స్టేషన్‌లో తెలియజేయాలని అన్నారు. అంతేగాని చట్టాని తమ చేతుల్లోకి తీసుకొని నేరాలకు పాల్పడి కేసుల పాలు కాకూడదన్నారు. పోలీసులు, ప్రజలు సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. మహబూబాబాద్ జిల్లాపరిధిలో మెగా జాబ్‌మేళ నిర్వహించి విద్యార్థులకు మంచి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని యువత కక్షలు, ప్రతీకారాలు అంటూ చెడ్డదారిలో వెళ్లకుండా ఉద్యోగాలు తెచ్చుకొని గ్రామానికి మంచిపేరు తెచ్చుకోవాలన్నారు. అనంతరం నిరుద్యోగులైన 8మంది పేదవారికి 25కేజిల చొప్పున బియ్యం పంపిణీ చేశారు. యువతకు క్రికెట్‌కట్‌లు అందజేశారు. బాగా చదువుకున్న యువకులు ఉద్యోగాల కోసం పోలీసు శాఖను సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమ్మినేని రవీందర్, సంపెట రాము, సిఐ సత్యనారాయణ, ఎస్సై జగదీష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**సమస్యలు సత్వరమే పరిష్కరిస్తాం :**

పోలీస్ గ్రీవెన్స్‌లో వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరిస్తామని మహబూబాబాద్ జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్‌లో ఎస్పి పాల్గొని ప్రజల నుండి ధరఖాస్తులు స్వీకరించారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ.. ప్రజలు అధైర్యంగా ఉండోద్దని సమస్య వస్తే ధైర్యంగా పోలీసులకు పిర్యాదు చేయాలన్నారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవితాన్ని గడపాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పొడొద్దని సూచించారు. గ్రీవెన్స్‌లో మొత్తం 14ధరఖాస్తులు రాగా అందులో దంతాలపల్లి నుండి 4, తొర్రూరు నుండి 5, నర్సింహులపేట నుండి 3, నెల్లికుదురు నుండి 2 ధరకాస్తులు వచ్చాయన్నారు. సంబందిత ధరకాస్తులను వెంటనే పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఐ సత్యనారాయణ, ఎస్సై జగదీష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గృహ ప్రవేశానికి హాజరైన సీతక్క



**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**

మండలంలోని ఏటూరు గ్రామానికి చెందిన ఎంపీటీసీ చిట్యాల శైలజ అరుణ్‌కుమార్ గృహ ప్రవేశానికి ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సీతక్క హాజరయ్యారు. అదేవిధంగా బట్టాయి గూడెం గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెసన నాయకుడు గుంటి రఘు బాబు వివాహానికి హాజరై నూతన దంపతులను కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎండి.అప్సర్ పాషా, మండల ఇంచార్జి జాడి రాంబాబు, ఎంపీపీ జనగం సమ్మక్క, వైస్ ఎంపీపీ బొల్లె భాస్కర్, ఏటూరునాగారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిటమట రఘు, ఏటూరునాగారం ఎంపీటీసీ గుడ్ల దేవేందర్, సింగారం ఉపసర్పంచ్ గడ్డం నాగేష్, సోషల్ మీడియా జిల్లా కో ఆర్డినేటర్ సునార్కని సాంబశివ, యూత్ నాయకులు దుర్గం ప్రభాకర్ పాల్గొన్నారు.

## పాలిసెట్ పరీక్ష కేంద్రాలను తనిఖీచేసిన కలెక్టర్

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ పట్టణంలోని క్రీస్తుజ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో జరుగుతున్న పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షల సరళిని బుధవారం జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తనిఖీ చేశారు. ఈసందర్భంగా విద్యార్థులకు అందించిన సదుపాయాల గురించి, ఇన్విజిలేటర్స్, పరీక్షల నియంత్రణ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రాలలో ఇతరులను అనుమతించకుండా భద్రతను పరిశీలించారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా



**వెంకటాపురం(రామప్ప) ప్రభాతవార్త:**

వెంకటాపూర్ మండలం అండవిరంగాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ రచయిత సంద బాబు తల్లి సంద సత్తెమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న తస్లీమా సోమవారం వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆమె మరణం బాధాకరమని, మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఇలాంటి సందర్భాలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను తస్లీమా ఓదార్చారు. తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ అండ్ ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణా క్రీడా సంబరాల ముగింపు

**ఏటూర్‌నాగారం, మే 17, ప్రభావార్త:**

స్థానిక జెడ్పీఎస్ఎస్ తెలంగాణ క్రీడా మైదానంలో ఈనెల 15న నుంచి 17 వరకు నిర్వహించిన సీఎం కప్ క్రీడా సంబరాలు బుధవారం సాయంత్రం జరిగిన ముగింపు సమావేశంలో వివిధ క్రీడలలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన క్రీడా కారులకు బహు మతుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక సర్పంచ్ ఈసం రాంమూర్తి మాట్లాడుతూ క్రీడలలో గెలుపు, ఓటమిలు సహజమని, క్రీడా కారులు పట్టుదలతో కృషి జిల్లా, రాష్ట్ర స్థాయి లలో అవార్డులు గెలుపొందాలని ఆకాక్షించారు. అనంతరం జెడ్పి కో ఆప్షన్ సభ్యులు వలియాబి సలీం, జెడ్పీటీసీ ప్రసూనారాణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకారులను



ప్రోత్సహించేందుకు, వారిలో ప్రతిభను వెలికి తీసేందుకు సీఎం కప్ 2023 క్రీడలను ప్రోత్సహించారన్నారు. దీంతో క్రీడా కారులు జిల్లా , రాష్ట్ర స్థాయిలలో ఉత్తమ ప్రతిభ కనబరిచే అవకాశం ఉందన్నారు. అనంతరం వివిధ క్రీడలలో గెలుపొందిన క్రీడా కారులకు బహుమతులు ప్రధానం చేశారు. అథ్లెటిక్స్ 100 మీటర్లలో తరుణ్ కుమార్, శ్రీను,సాయి, అథ్లెటిక్స్ 400 మీటర్లలో ఇమ్రాన్, కిరణ్, అఖిల్,లాంగ్ జంప్‌లో సుధీర్, నర్సింహ, తరుణ్ కుమార్, అథ్లెటిక్ 100 మీటర్స్ బాలికల విభాగంలో జోతిర్మయి, సాయి కృష్ణ, కరిష్మ, 400 మీటర్ల విభాగంలో రాధిక, ప్రసన్న, జాడి ఈశ్వర్, లాంగ్ జంప్ విభాగంలో సాయి కృష్ణ, కరిష్మ, సింధూ, కబడ్డిలో జి. రాజు, సెకండ్ ప్రైజ్ అనీల్,, కబడ్డి బాలికల విభాగంలో నందిని, రజిత, కరిష్మ, రమ్య, నిఖిత, ప్రసన్న, స్రవంతి, తేజశ్వి, లావణ్య, హరిప్రియ తదితరులు, రన్నింగ్ విభాగంలో శ్రావణి, అనూష, అఖిల, రమ్య, రవళి, మౌనిక, అంబిక, గీతిక, లహరి, రాజేశ్వరిలు బహుమతులు, ప్రసంశా పత్రాలను అందజేశారు. ఎంపిడిఓ కుమార్, ఎంపిపి అంతటి విజయ నాగరాజు, రామన్నగూడెం సర్పంచ్ దొడ్డ కృష్ణ, వ్యాఖ్యాత రవి బాలాజీ, వివిధ పాఠశాలల పీఈటీలు, క్రీడా కారులు, విద్యార్థులు, గ్రామ పంచాయతీ, పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## మార్కెట్ అభివృద్ధిపనుల ప్రతిపాదనలపై మంత్రికి వినతి



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ మార్కెట్ పరిధిలో జరిగే అభివృద్ధి పనులకు సంబంధించి రూ.3కోట్ల ప్రతిపాదనలను రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖమంత్రి నిరంజన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసినట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్దె సిద్దిలింగం తెలిపారు. ఈసందర్భంగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్దె సిద్దిలింగం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి బుధవారం హైదరాబాద్‌లో మంత్రి నిరంజన్‌రెడ్డిని కలిసి జనగామ వ్యవసాయ మార్కెట్ పరిధిలో రెండు గోదాంల నిర్మాణాలు, ఒక కవర్‌షెడ్ నిర్మాణం, ఏఎంసీలో ప్రతీరోజు రైతులకు రూ.5లకే భోజనం తదితర అభివృద్ధి పనులకు సంబంధించి జరిగే అభివృద్ధి పనులకు సంబంధించిన వినతిపత్రాన్ని అందచేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా నర్మెట, తరిగొప్పుల, బచ్చన్నపేట మార్కెట్‌లను జనగామ జిల్లాలో విలీనం చేయాలని కోరగా దీనికి గాను మంత్రి నిరంజన్‌రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## రైస్‌మిల్ కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన సిపి



**వరంగల్ క్రైం ప్రభాతవార్త మే 17:**

కమలాపూర్ మండల కేంద్రంలోని గూడూరు గ్రామ శివారులో ఓ రైతు ఇచ్చిన పిర్యాదు మేరకు టాస్క్ ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్, స్థానిక పోలీసులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి.రంగనాథ్ బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సంధర్భంగా పిపిసి కేంద్రంకు ధాన్యం కొనుగోలు సమయంలో తీస్తున్న తరుగు విషయంలో అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిభందనలకు వ్యతిరేకంగా రైస్‌మిల్లర్లు అధిక మొత్తంలో తరుగుపేరుతో ధోపిడికి పాల్పడితే సంభందిత పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయాలని సూచించారు. ఈ తనికీల్లో ధాన్యం తూకం సమయంలో రైస్ మిల్ యజమాన్యం పై ఆగ్రహం వ్యక్తం చేసి సంబందిత రైస్ మిల్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసులను ఆదేశించారు.

## సత్తమ్మ కుటుంబానికి కలాం ఫౌండేషన్ పరామర్శ

**వెంకటాపూర్, మే 17, ప్రభాతవార్త :**

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన అడవిరంగాపురం గ్రామానికి చెందిన సంద సత్తమ్మ కుటుంబాన్ని కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎండీ . సర్వర్ అహ్మద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెండ్యాల సలేంద్రం బుధవారం ఉదయం పరామర్శించారు. సామాజిక రచయితల సంఘం జిల్లా నాయకులు, వితంతు ఒంటరి మహిళల వ్యవస్థాపక అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు (వార్త) సంద బాబు తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సత్తమ్మ కుటుంబ సభ్యులు సంద రాజీరు, సంద రమేష్, సంద సదానందం, సంద బాబు, చంద్రమౌళి తదితరులు ఉన్నారు.